ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888


Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -247 | పేజీలు - 12 | వెల - 03/- | శుక్రవారం19 డిసెంబర్ 2025

## భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల
# జోక్యం సహించం

### 22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత





**కావాలనే కొందరు భూవివాదాలు సృష్టించే యత్నం**

**విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు**

**కలెక్టర్ల సదస్సుల్లో సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు**

అమరావతి,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** 22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఎ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. మిగతా 2లో...

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం.

### 29వ అంతర్జాతీయ గౌరవం



- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

న్యూఢిల్లీ,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. మిగతా 2లో...



## ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

**అది ధనికుల భయమన్న సుప్రీంకోర్టు**

**దేశంలో చాలామందికి కనీసం నీళ్లే దొరకవన్న ప్రధాన న్యాయమూర్తి**

ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు, తాగునీటిలో ఉండే క్యాన్సర్ కారక రసాయనాల పరిమితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలను అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. మిగతా 2లో...

## ఏపీలో ఐదు జిల్లాలకు ఇంఛార్జ్ ఐఏఎస్‌లు

**ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యం**

**తూర్పు గోదావరి, కాకినాడ, బాపట్ల, సత్యసాయి, నంద్యాల జిల్లాలకు ఇంఛార్జ్‌లు**


2లో.


## 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

**సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక అవార్డు..**

**అవార్డును ప్రకటించిన ప్రతిష్ఠాత్మక ఎకనమిక్ టైమ్స్ సంస్థ**

**ఎక్స్ ద్వారా వెల్లడించిన మంత్రి లోకేశ్**

న్యూఢిల్లీ,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. ప్రముఖ వాణిజ్య పత్రిక 'ది ఎకనమిక్ టైమ్స్' ఆయన్ను 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి మిగతా 2లో...




## ఉపాధి హామీ చట్టం స్థానంలో
# వీబీ జీ రామ్ జీ

### బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం**

**వెల్‌లోకి దూసుకెళ్లి పప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన**

**మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు**

**గాంధీ ఆశయాలను ముందుకు : శివరాజ్‌సింగ్**

న్యూఢిల్లీ,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు మిగతా 2లో...



## నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

**దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి**

**అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం**

**మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం**

**కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్**


2లో.

## ఈ పోరాటం ఇంతటితో అగదు



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం: జగన్

**కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత**

**ఈ పోరాటం ఇంతటితో అగదని స్పష్టీకరణ**

**కోర్టులో కేసు వేస్తామని జగన్ హెచ్చరిక**

విజయవాడ్ల,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. మిగతా 2లో...

# ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం.

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం.అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజూూా%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు.భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఇది 'పట్టణ ధనికుల భయం' అంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, ఫుడ్ ప్యాకేజింగ్ నుంచి వెలువడే యాంటిమోనీ, డీఈహెచ్‌పీ వంటి రసాయనాలపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (%ఖీూూా×%) నిర్దేశించిన నిబంధనలను పిటిషన్‌లో సవాలు చేశారు. వాటి స్థానంలో డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలను అనుసరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.విచారణ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించారు. "దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీసం తాగడానికి నీళ్లే దొరకడం లేదు. గాంధీజీ భారతదేశానికి వచ్చినప్పుడు పేద ప్రాంతాల్లో పర్యటించారు. ముందు పిటిషనర్‌ను అలాంటి ప్రాంతాలకు వెళ్లమనండి, అప్పుడు అసలు భారతదేశం అంటే ఏంటో ఆయనకు తెలుస్తుంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్దేశించిన ప్రమాణాలు చట్టవిరుద్ధమని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 18 ప్రకారం అంతర్జాతీయ నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ వాదించారు. యాంటిమోనీ, డీఈహెచ్‌పీ రసాయనాల వల్ల క్యాన్సర్ ముప్పుతో పాటు పురుషుల్లో పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కొత్త ప్రమాణాలను రూపొందించే వరకు డబ్ల్యూహెచ్‌ఓ నిబంధనలను పాటించాలని, ఈ రసాయనాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా కోరారు. అయితే, ఈ వాదనలను తోసిపుచ్చిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# ఏపీలో ఐదు జిల్లాలకు ఇంఛార్జ్ ఐఏఎస్‌లు

అమరావతి,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా స్థాయి పాలనను మరింత పటిష్ఠం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసే ఉద్దేశంతో ఐదు జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇంఛార్జ్‌లుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నియమితులైన అధికారుల వివరాలు:**

తూర్పు గోదావరి జిల్లా ఇంఛార్జ్‌గా జి. వీరపాండియన్,కాకినాడ జిల్లా ఇంఛార్జ్‌గా ప్రసన్న వెంకటేశ్

బాపట్ల జిల్లా ఇంఛార్జ్‌గా మల్లికార్జున్‌శ్రీ సత్యసాయి జిల్లా ఇంఛార్జ్‌గా గంధం చంద్రుడు

నంద్యాల జిల్లా ఇంఛార్జ్‌గా సీహెచ్ శ్రీధర్ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో వేగంగా, సమర్థవంతంగా అమలు చేయడమే ఈ నియామకాల ముఖ్య ఉద్దేశమని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడం, ప్రజా సేవల పనితీరును మెరుగుపరచడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు.ఈ నియామకాల ద్వారా జిల్లాల పరిపాలన మరింత క్రియాశీలంగా మారుతుందని, ప్రభుత్వ విధానాలు ప్రజలకు సకాలంలో చేరతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది

# 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

**(మొదటి పేజీ తరువాయి)**నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.ఈ అవార్డు రావడంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "ఇది మా కుటుంబానికే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు కూడా గర్వకారణమైన క్షణం. భారత సంస్కరణల ప్రయాణాన్ని ఇంత స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు నడిపించిన నాయకులు కొందరే ఉంటారు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సంస్కరణలు, పాలనా వేగంపై ఉన్న నమ్మకానికి ఈ అవార్డు ఒక నిదర్శనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. చంద్రబాబు దార్శనికతకు, ఆయన అమలు చేసిన సంస్కరణలకు జాతీయ స్థాయిలో లభించిన ముఖ్యమైన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని పలువురు అభివర్ణిస్తున్నారు.

# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

### దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి -అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం

### మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం -కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్

హైదరాబాద్,,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.

# ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబు

### ఎకనమిక్ టైమ్స్ అవార్డు పై ఎంపిల హర్షం

### చంద్రబాబును సన్మానించిన టిడిపి ఎంపిలు

న్యూఢిల్లీ,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అరుదైన గౌరవం దక్కింది. ఎకనామిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు నాయుడును టీడీపీ ఎంపీలు ఘనంగా సన్మానించారు. సీఎం చంద్రబాబుకు బొబ్బిలి వీణను విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు బహూకరించారు. సీఎం చంద్రబాబును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శాలువాతో సత్కరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎందరికో స్ఫూర్తినిస్తుందని ఎంపీలు ప్రశంసించారు. రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధితోపాటు పారిశ్రామికవృద్ధికి ఇంకా చాలా చేయాల్సి ఉందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరో వైపు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు జన్మదినం ఈ రోజు కావడంతో సీఎం సన్మాన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లోని టీడీపీ ఎంపీలంతా పాల్గొన్నారు.

## భూ వ్యవహారాల్లో రాజకీయ

# నేతల జోక్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

### శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

### రెండోరోజు కలెక్టర్ల

### సదస్సులోశాంతిభద్రతలపై చంద్రబాబు

రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు.



పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించారు.అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు.

# ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ

(మొదటి పేజీ తరువాయి)

పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై

చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జీఏ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.అనంతరం సభను వాయిదా వేశారు.

# ఈ పోరాటం ఇంతటితో ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం అని అన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గురువారం గవర్నర్‌కి చూపించాం. ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను వివరించామని అన్నారు. ఈరోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాను. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి. ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే, దోపిడికి చెక్ పడదు. ప్రజా సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు ఛార్జ్ చేస్తారు. కనీస వసతుల రూమ్ కావాలంటే రోజుకు రూ.10 వేలు, ఐసీయూలో రోజుకు కనీసం రూ.50

వేలు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయం.మా ప్రభుత్వ హయాంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా చేయడంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి శ్రీకారం చుట్టాం. ఎక్కడైనా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే, అక్కడ టీచింగ్ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుంది. అప్పుడు ఆ ఆస్పత్రిలో, మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సులు అందరూ అందుబాటులో ఉంటారు. దీంతో పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయి. దాని వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టం వచ్చినట్లు ఛార్జ్ చేయలేవు. మేము నాడు తలపెట్టిన 17 మెడికల్ కాలేజీలు ప్రారంభమైతే, మన పిల్లలకు మరిన్ని మెడికల్ సీట్లు అందుబాటు లోకి వస్తాయి. దాని వల్ల వైద్య విద్య కోరుకునే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని జగన్ అన్నారు.ఇప్పుడు చంద్రబాబు ఆ పని చేయకపోగా, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర్దిస్తూ, స్కామ్‌లు చేస్తున్నారు. స్కామ్‌ల విషయంలో చంద్రబాబు నాలుగు అడుగులు ఎక్కువ వేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఒక స్కామ్ అయితే, ఆ తర్వాత రెండేళ్ల పాటు, ఆ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం మరో స్కామ్. అంటే అక్కడున్న భూమి, భవనాలు, పని చేసే వారంతా ప్రభుత్వ ఉద్యోగులు. కానీ, నిర్వహణ మాత్రం ప్రైవేటువారిది. అంటే ఖర్చు ప్రభుత్వానిది. సంపద ప్రైవేటువారికి. ఒక మెడికల్ కాలేజీలో జీతాలు ఏడాదికి కనీసం రూ.60 కోట్లు. రెండేళ్లకు రూ.120 కోట్లు. అంటే ఆ లెక్కన 10 మెడికల్ కాలేజీల సిబ్బందికి రెండేళ్లపాటు జీతంగా కనీసం రూ.1200 కోట్లు అవుతుంది. ఇలాంటి స్కామ్‌లు దేశంలో ఎక్కడా ఉండవన్నారు. మా హయంలో ప్రతి చోట 50 ఎకరాలు ఉండేలా 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టాం. వాటికి నాబార్డ్, ఇతర బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ నిధులు టైఅప్ చేశాం. వాటిలో 7 కాలేజీలు పూర్తి చేశాం. అవి ఇప్పుడు రన్నింగ్‌లో ఉన్నాయి. వాటి ద్వారా 800 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన కాలేజీలు పూర్తి చేసేందుకు ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు అవసరం. రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ మాత్రం నిధులు ఖర్చు చేయలేదా అని ప్రశ్నించారు. పోనీ మీరు ఖర్చు చేయలేకపోతే వదిలేయండి. మేం వచ్చాక వాటిని పూర్తి చేస్తాం. చంద్రబాబుకు గట్టిగా తగిలేట్టుగా గవర్నర్ దృష్టికి అన్ని విషయాలు తీసుకెళ్లాం. మెడికల్ కాలేజీలు పూర్తి చేస్తే, మాకు క్రెడిట్ దక్కుతుందన్న అక్కసుతో చంద్రబాబు పేదలకు నష్టం చేస్తున్నారు. మరోవైపు ప్రైవేటీకరణతో స్కామ్‌లు చేస్తున్నారు. నిజానికి ఆ మెడికల్ కాలేజీలన్నీ భవిష్యత్‌లో లక్ష కోట్ల ఆస్తి అవుతాయి. ఇంకా కొన్ని కోట్ల మందికి ఉచిత వైద్యం అందిస్తూ, వెల కట్టలేని సేవలందిస్తూ కోట్లాది మందికి వెలుగులు నింపుతాయన్నారు. మా ఈ పోరాటం ఇంతటితో ఆగదు. గవర్నర్‌కి కోటి సంతకాలు చూపించాం. ఇక్కడి నుంచి రేపు కోర్టులో పిటిషన్ వేస్తాం. అక్కడ కూడా ఈ కోటి సంతకాలు చూపిస్తాం. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. చంద్రబాబు తోలు మందం కాబట్టి ఆయన మారకపోవచ్చు. కాబట్టి అందరూ కలిసి రావాలి. అందరం కలిసికట్టుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుందాం. మనం ఇప్పుడు ఆ పని చేయకపోతే, రేపొద్దున వైద్యం కోసం ఒక్కొక్కరు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు చెల్లించాల్సి వస్తుంది. గవర్నర్ కానీ, మనసున్న ఏ వ్యక్తికి కానీ చంద్రబాబు చేసేది తప్పు అని అర్థమవుతుంది. ఇదే గవర్నర్ ఇంట్లో పని చేసే వ్యక్తులు మెడికల్ కాలేజీకి వెళ్తే ఉచితంగా వైద్యం అందుతుంది. గవర్నర్‌ది మంచి మనసు. ఆయన అన్నీ అర్థం చేసుకున్నారు. మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు ప్రతి ద్వారం తొక్కుతాం. కోర్టుల ద్వారా వీటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తాం. ఇంకా ఉద్యమమూ కొనసాగుతుంది. ఎందుకంటే ఇది కచితంగా స్కామ్. అన్నీ ప్రభుత్వానివే. అప్పగించేది మాత్రం ప్రైవేటు వ్యక్తులకా?. ఎన్నికల ముందు ఏం చెప్పారు? బిర్యానీ పెడతామని నమ్మించారు. కానీ, ఈరోజు అవేవీ లేవు. చదువుకుంటున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్ లేదు. దాంతో వారు చదువులు మానేస్తున్నారు. ఆరోగ్యశ్రీ లేదు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు ఇవ్వడం లేదు. విశాఖలో మా హయాంలో రిషికొండపై రూ.230 కోట్లతో బ్రహ్మాండమైన బిల్డింగ్ నిర్మిస్తే, అది ఇప్పుడు నగరానికే తలమానికంగా ఉంది. అయినా దానిపై పిచ్చి విమర్శలు చేస్తున్నారు. విశాఖలో ఒకరోజు నిర్వహించిన యోగా డే కోసం అంత కంటే ఎక్కువే ఖర్చు చేశారు. మ్యాట్లు మొదలు మిగిలిన సామాగ్రి కొనుగోలులోనూ తీవ్ర అవినీతికి పాల్పడ్డారని వైఎస్ జగన్ గుర్తు చేశారు. జగన్ వెంట మాజీమంత్రులు విడుదల రజని తదితరులు ఉన్నారు.

# ఎమ్మిగనూరు ను జిల్లా చేయాలి

## -విద్యార్థి,యువజన,ప్రజాసంఘాలు డిమాండ్

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ప్రకటించాలని ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రం అభివృద్ధి చేయాలని జేఏసీ నాయకులు రంగయ్య,రాజేష్,దేవదానం, చిన్ని ప్రసాద్, చార్లెస్, రాజిలెప్ప, మునెప్ప డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మిగనూరు జిల్లా చేయాలని జేఏసీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదోని కంటే ఎమ్మిగనూరు చేయడం వలన ప్రజల బ్రతుకులు మారుతాయి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజక వర్గాలు అనుకోని ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు నిత్యం వలసలకు బాంబే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళుతారు అలాగే జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుంది వలసలను నివారణ చేయవచ్చు అలాగే జిల్లా కేంద్రానికి అనువైన ప్రభుత్వ భూములు వేల ఎకరాలు లో ఉన్నాయిప్పటికీ ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యా కేంద్రాలు ఉన్నాయి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉంది ఈ ప్రాంతంలో ఇప్పటికీ అనేక మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు నివాసం ఉంటున్నారు ఇక్కడ ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా ఉన్నాయి జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి %=ఋా% కుడి కాలువ ద్వారా వ్యవసాయ సాగు నీరు కూడా అందుతుంది అలాగే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే




పత్తికొండ,మంత్రాలయం,ఆదోని, ఆలూరు, కోడుమూరు వంటి ప్రాంతాలకు మద్యలో ఉన్నందున అందరికీ అందుబాటు ఉంటుంది అలాగే పక్కనే మంత్రాలయం దేవస్తానం ఉన్నందున దేశంలో ఉండే అనేక భక్తులు వస్తుంటారు వెళుతుంటారు కానీ వారికి అన్ని రకాలుగా ఒక నగరం గా ఏర్పాటు అవుతుంది అలాగే మంత్రాలయం పర్యాటక ప్రాంతం చేస్తూ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు అంటే ఇక్కడ ప్రజలు శాంతి యూత వాతావరణానికి మారుపేరు అనేక మంది చేనేత కార్మికులు ఇక్కడ జీవిస్తున్నారు జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఇక్కడ చేనేత వస్త్ర పరిశ్రమలు పెరిగి ఒక బ్రాండ్ ఏర్పడి దేశ విదేశాలకు వస్త్ర వ్యాపారం అభివృద్ధి అవుతుంది అన్నారు ఎమ్మగనూరులో అన్ని మతాల వారు కులాల వారు కలసిమెలసి జీవిస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ప్రకటించి ఆదోని ను పారిశ్రామికంగా జంటా నగరలుగా అభివృద్ధి చేయాలినీ అలాగే వెనుకబడిన ఆలూరు లో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి పత్తికొండ లో రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార పరంగా అభివృద్ధి చేయాలనీ డిమాండ్ చేశారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న, సిద్దు, జయరాజు,నాగరాజు, గోవిందమ్మ,తదితరులు ఉన్నారు.

# ఏఐవైఎఫ్ యువజన మాస పత్రిక ఆవిష్కరణ

### నిరుద్యోగం, మాదకద్రవ్యాలపై యువతకు చైతన్యం లక్ష్యం త్రీటౌన్ సీఐ శేషయ్య



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 18)**
అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన యువజన మాస పత్రికను కర్నూలు త్రీటౌన్ సీఐ శేషయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఐవైఎఫ్ నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా, సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం పట్ల యువతను చైతన్యం చేయడం అభినందనీయమన్నారు. అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఉపయోగపడే విధంగా కెరీర్ గైడెన్స్, కరెంట్ అఫైర్స్, వైద్య రంగం, చరిత్ర వంటి అంశాలతో మాస పత్రికను రూపొందించడం యువతకు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములగౌడ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు భరత్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు అవార్డు రావడం ఏపీకి గర్వకారణం: మంత్రి టీజీ భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 18)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీఎంకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దార్శనికత విశ్వాసాన్ని సృష్టిస్తుంది, విశ్వాసం పెట్టుబడులను ఆకర్షిస్తుంది, పెట్టుబడులు ఉద్యోగాలను సృష్టిస్తాయి" అని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, బలమైన నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ అవార్డు రాష్ట్ర ప్రతిష్ఠను మరింత పెంచిందని ఆయన వ్యాఖ్యానించారు.



# ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మొండి వైఖరి విడనాడాలి

### -ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మద్దూర్ యూనిటీ అసోసియేషన్స్





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
నిరంకుశ వైఖరికి నిరసనగా మొదటి రోజు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు
నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపో నందు డిపో మేనేజర్ నిరంకుశ వైఖరికి నిరసనగా ఎర్రబ్యలతో మొదటి బస్సు నుండి ఉద్యోగులంతా ఎర్ర బ్యాడ్జీలతో ధరించి ఉద్యోగానికి హాజరయ్యారు.
ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ తీర్మానంతో డిపో మేనేజర్ మదిలేటి నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో ఒకే యూనియన్ కు ఉత్తసు పలుకుతూ ఏ సమస్యను చెప్పిన పెడచెవిన పెడుతూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నందుకు గురువారం ,శుక్రవారం
ఎర్ర బ్యాడ్జీలతో నేషనల్ మజ్ర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు కమిటీ నిరసన తెలిపారు. డిపోలో ఉద్యోగుల సమస్యలు తీర్చే దిశగా ఆలోచించాల్సిన డిపో మేనేజర్ ఒకే యూనియన్ మాటలను వింటూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు సమస్య వినిపిస్తున్న పట్టించుకోకుండా అప్పుడే పని ఉన్నట్లు వెళ్దాం రండి నటరాజ్ అంటూ వెళ్లిపోతున్నారు. నటరాజ్ ఎస్. డి. ఐ. డ్రైవర్లకు శిక్షణ ఇస్తూ కేఎంపిఎల్ ఇచ్చే సూచనల ను ఇవ్వాల్సింది బదులు డిపో మేనేజర్ గారితో తిరుగుతూ గడిపేయడం గమనార్హం. డిపోలో సమస్యలను తీర్చే బదులు డిపో మేనేజర్ పెంచి పోషిస్తూ డిపోలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులను అశాంతికి గురి చేస్తున్నారు. చెప్పుడు మాటలు వింటూ డిపోలో ఉన్న పాత బస్సులను ఎప్పటికప్పుడు రిపేరు చేయవలసింది చేయకుండా ఊరికే కూర్చుని వెళ్లే మెకానికులకు హాజరు వేస్తూ వారికి వత్తాసు పలుకుతున్నారు. డిపోలో జరుగుతున్న సమస్యలను పెడచెవిన పెడుతున్నందుకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో మేనేజర్ మొండి వైఖరిని నిరసిస్తూ ఈరోజు రెడ్ బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు.

**ముఖ్య సమస్యలు:**

1) రెండున్నర సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న చార్ట్ కౌన్సిలింగ్ వెంటనే జరపాలని
2) అవకతవకలకు పాల్పడుతున్న ఏ డి సి రాజును చార్ట్ దగ్గర నుండి వెంటనే తొలగించాలని,
3) చెప్పుడు మాటలు విని నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులను లేని కారణాలు సృష్టించి భయభ్రాంతులకు గురి చేయడం మానాలని,
4) ప్రతి ఆర్జీ ఉన్న బస్సులను మెకానిక్ లతో పని చేయించి ఆర్జీ లేకుండా కండిషన్ వాహనాలను లైనుకు ఇవ్వాలని,
5) ఎవరైనా సభ్యులు డిపోలోని సమస్యలను చెబితే విని పరిష్కరించి లేక పరిష్కరించే మార్గాన్ని చూడాలని,
6) ఇదివరలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఇచ్చినటువంటి ఐదు మెమొరాండం లలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని

అట్లు కాణిపక్షంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు కమిటీ ఉద్యోగుల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ సహాయ కార్యదర్శి కే సురేష్ బాబు పాల్గొన్నారు. మొదటి రోజు ఎర్ర బ్యాడ్జీలతో డిపో అధ్యక్ష. ఎస్. ఎం . రఫీక్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో జరిగింది.
ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యనిటీ అసోసియేషన్ డిపో చైర్మన్ ఎన్ పి ఎం సాహెబ్, డిపో వైస్. ప్రెసిడెంట్ యు . ఎమ్. శేఖర్, ప్రచార కార్యదర్శి బజార్ అప్ప, కోశాధికారి ఎం .చంద్రయ్య, సహాయ కార్యదర్శి కె మదర్ సాహెబ్,
అసిస్టెంట్ సెక్రటరీ షరీఫ్, సహాయ కార్యదర్శి ఆర్ .వి .లలిత మరియు ఎంఎల్ రెడ్డి, హెచ్ ఎస్ సి ఎం బాబు, మల్లికార్జున, ఎల్ బి నవాజ్, పి రంగడు, ఎస్ ఎం డి జావిద్, గుడికల్ శేఖర్, ఎస్ వి భాష, పి ఖాజావలి, ఎస్ బషీర్, ఎస్ ఎమ్ బాషా, పాల శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఏరూరు లో ఉచిత కంటి వైద్య శిబిరం





**చిప్పగిరి, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం ఏరూరు గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం జె. లక్ష్మీప్రసన్న, కేడీసీసీ సిఓ జే .హరికృష్ణ దంపతుల ఆధ్వర్యంలో జరిగింది, కే డి సి సి బ్యాంక్ సిఓ హరికృష్ణ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకే ఈ కార్యక్రమం జరిగిందని, బళ్లారి నుండి ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ వారు మన గ్రామానికి వచ్చారని, గ్రామ ప్రజలు ఉచితంగా కంటి సమస్య బిపి షుగర్ పరీక్షలు చేశారని, సమస్య ఉంటే సోమవారం బళ్లారి కి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ బళ్లారిలో ఉన్న ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేస్తారని, ప్రతి ఒక్కరు కంటి సమస్య చెక్ చేసుకోవడానికి ఆధార్ కార్డు తీసుకోని రావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్‌పై ఉక్కుపాదం

### కర్నూలులో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్స్ తనిఖీ

**ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో పాఠశాలలు,**

**కళాశాలల వద్ద పోలీసుల పటిష్ట నిఘా - రోజూ 36 బీట్స్ విధులు**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 18)**
కర్నూలు జిల్లాలో ఈవ్ టీజింగ్, ఆకతాయి చేష్టలకు చెక్ పెట్టే దిశగా కర్నూలు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలు, వివిధ విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్స్‌ను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్‌ను పూర్తిగా అరికట్టే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ 36 యాంటీ ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచారు. విద్యార్థినులు, విద్యార్థులు నిర్భయంగా విద్యాభ్యాసం చేయాలనే ఉద్దేశంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈవ్ టీజింగ్ లేదా ఆకతాయి పనుల వల్ల ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించాలని, లేకపోతే డయల్ 112 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు, చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# బాలికలే సమాజ భవిష్యత్తు

### బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమంలో కోడుమూరు :ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 18)**
కర్నూలు మండలం పసుపల గ్రామంలో బేటి బచావో బేటి పడావో(బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం) కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాలికలే సమాజానికి భవిష్యత్తు అని పేర్కొన్నారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడమే ప్రభుత్వాలతో పాటు సమాజం మొత్తానికి బాధ్యత అని స్పష్టం చేశారు. బాలికలపై జరుగుతున్న వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక కీడులు వారి అభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్నాయని, వాటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా బాలికల విద్యా ప్రోత్సాహం, రక్షణ, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ బాలికలను తప్పనిసరిగా చదివించి, ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. చదువు ద్వారానే బాలికలు స్వయం ఆధారంగా ఎదిగి, కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాలికల భద్రత కోసం ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో బాలికల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.

# రైతుల కోసం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక సమావేశం





**చిప్పగిరి, డిసెంబర్, 18, (రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాలతో పకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏపీసిఎన్ఎఫ్ ఎంటి రేవన్న, వెలుగు ఏపిఎం శివయ్య , అగ్రికల్చర్ ఏవో శ్రీరామ్ ప్రవీణ్, ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఏడిఏ చెంగల్ రాయుడు, ఎంపీడీవో అల్లా బకాస్, ఎమ్మార్వో ఇజాజ్ అహ్మద్, వెటర్నరీ డాక్టర్ దినకర్ బాబు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఏడిఏ చెంగల్ రాయుడు మాట్లాడుతూ పకృతిలో ఉన్న సహజ విధానాలను ఉపయోగించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా పంటలను సాగు చేసే విధానం ద్వారా పంటలు పండించడం చాలా



అవసరమని మట్టి ఆరోగ్యం కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు, అగ్రికల్చర్ ఏవో శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడుతూ రసాయనకు ఎరువులు వాడకుండా రసాయనిక ఖర్చులు లేకపోవడంతో ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని, మట్టి ఆరోగ్యం మెరుగవుతుందని, పంటల నాణ్యత పెరుగుతుందని ,నీటి వినియోగం తగ్గుతుందని రైతులకు లాభదాయకమని కొన్ని జీవులు అంతరించకుండా కాపాడుకోగలుగుతామని తెలిపారు, ఏపిసీఎన్ఎఫ్ ఎంటి రేవన్న మాట్లాడుతూ పకృతి వ్యవసాయం మహిళా సాధికార సంస్థల ద్వారా మరింతగా విస్తరించేందుకు ప్రతి గ్రామంలో ప్రతి మహిళా ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించాలని, పంటల చీడ, పీడలకు కషాయాలు తయారీ, మొక్కలు పెరుగుదల పూత, పిందే, మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి ప్రతి గ్రామంలో ఐసిఆర్ పి లు తయారు విధానాలను ప్రత్యక్షంగా తయారు చేసి అందరికీ అవగాహన కలిగించేలా కృషి చేస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు శ్రీనివాసులు, లక్ష్మన్న, శారద, వీఏవోలు, ఐసిఆర్ పి రంగయ్య ,రాజు, లక్ష్మీ, ఝాన్సీ, శ్వేత, శృతి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

**దాతగా గ్రాండ్ మహల్ హెూటల్ యజమాని ఇస్మాయిల్, షరీఫ్ లు**



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని ఎద్దుల మార్కెట్ వద్ద గల గ్రాండ్ మహల్ హెూటల్ యజమాని ఇస్మాయిల్, షరీఫ్ లు కలిసి గ్రామీణ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ హనీఫ్ ఆధ్వర్యంలో గురువారం గుడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడాకారులకు షార్ట్ అండ్ జెర్సీ లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ నరసప్ప మాట్లాడుతూ..క్రీడాకారులను గ్రాండ్ మహల్ హెూటల్ యజమాని ఇస్మాయిల్, షరీఫ్ లు కలిసి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పది మందికి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బజారప్ప, హనీఫ్, ఆనంద్, ఉపాధ్యాయులు రంగస్వామి, ప్రసాద్, ఎర్రిస్వామి, ఈరన్న, నాగవేణి, నాగరాజు, వన్నూరప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానాన్ని అనుసరించాలి

**ఇంటర్మీడియట్ విద్య ఓఎస్డి వి.రమేశ్**



**అనంతపురం ఎడ్యుకేషన్, డిసెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో గురువారం ఇంటర్మీడియట్ విద్య, పరీక్షల నిర్వహణలో నూతన సంస్కర్ణల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.వి.ఈ.ఓ., ఆర్.ఐ.ఓ. ఎం.వెంకటరమణ నాయక్ అధ్యక్షత వహించగా,



ముఖ్య అవగాహన కర్తగా ఇంటర్మీడియట్ విద్య ఓఎస్డి వి.రమేశ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ సంచలకులు డా. సి సురేశ్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రఘునాథరెడ్డి, జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్ళు, లెక్చరర్స్, కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య ఓఎస్డి మాట్లాడుతూ నూతన విద్యావిధానం అనుసరించి ఇంటర్ విద్యలో చేపట్టిన సంస్కరణలు, ఐచ్ఛిక సబ్జెక్ట్స్, అదనపు సబ్జెక్ట్స్, ప్రశ్నప్రత్రాల రూపకల్పన, సిబిఎస్ఈ నమూనా పరీక్ష నిర్వహణ విధానము, సిలబస్ లో మార్పులు, నీట్, జే ఈ ఈ మొదలైన పోటీపరీక్షలకు అవసరమయ్యే మార్పులు, ప్రశ్నాపత్రాల కోడ్స్, విభిన్న సమాధాన పత్రాలను ఉపయోగించడం (ముఖ్యంగా 24 పేజీలు, 32 పేజీలు), పరీక్షల నిర్వహణ, సమాధాన పత్రాల ప్యాకింగ్ ముఖ్యంగా బయాలజీ పేపర్ కు సంబంధించిన విషయాలు, పాత ప్రశ్నాపత్రాలు, కొత్త ప్రశ్నాపత్రాలు పంపిణీ విద్యార్థుల విషయంలో, అన్నీ అంశాల పట్ల సంపూర్ణంగా అవగాహనను కల్పించారు. అవగాహన అనంతరం పలువురు సంధించిన ప్రశ్నలకు, సందేహాలకు పూర్తి స్థాయిలో ఆయన ప్రతిస్పందించి సందేహాలన్నిటిని నివృత్తి చేశారు.

# క్రీడలు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయ్

**మచ్చా ..రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ -జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించిన.. మచ్చా**





**అనంతపురం క్రీడలు, డిసెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
నేటి యువత క్రీడలు తప్పకుండా ఆడాలని క్రీడల్లో ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండడంతో పాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ సూచించారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో గురువారం జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచ్చా రామలింగారెడ్డి, ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ పాల్గొన్నారు. సభ అధ్యక్షుడిగా గురుస్వామి కార్యదర్శి జిల్లా తైక్వాండ్ అసోసియేషన్ వ్యవహరించారు.

**తైక్వాండో ఒక ప్రత్యేక మైన ఆత్మ రక్షణ క్రీడ**
తైక్వాండో జిల్లా స్థాయి పోటీలను మచ్చా రామలింగారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ చిన్నారులు క్రీడల్లో పాల్గొనడం వలన వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని నేటి సమాజంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో శిక్షణ మొదలు పెట్టాలన్నారు. తైక్వాండో క్రీడకు ప్రత్యేకత ఉందని, ఇది ఆత్మ రక్షణతో పాటు క్రీడా రిజర్వేషన్ కు కూడా ఉపయోగపడు తుందన్నారు. తైక్వాండోలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత చదువులతో పాటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ సంపాదించవచ్చున్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లా ఖ్యాతిని పెంచాలని సూచించారు. ఆధునిక కాలంలో పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులను అభినందించారు.

**తైక్వాండో ను సాధన చేస్తే భవిష్యత్తుకు బంగారు బాటలు**
డిఎస్డిఓ మంజుల మాట్లాడుతూ తైక్వాండో సాధనకు ఇది సరయిన వయస్సు అని, ఈ వయస్సు నుంచి క్రమం తప్పక సాధన చేస్తే భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చున్నారు. చిన్న వయస్సు నుంచే ప్రోత్సాహాన్ని అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

**జనవరిలో 39వ అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలు**
జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురుస్వామి మాట్లాడుతూ ఈ పోటీలకు సబ్ జూనియర్, క్యాడెట్ విభాగాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొనడం ఈ పోటీల్లో మొదటి స్థానాలు సాధించిన సబ్ జూనియర్ క్రీడాకారులు జనవరిలో జరగబోయే 39వ అంతర్ జిల్లాల తైక్వాండో పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన సీనియర్ శిక్షకులు కేశవయ్య, వెంకటేశులు, మనీంద్ర, కృష్ణ బాబులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ అభినందించింది.

## డాక్టర్ రామసుబ్బయ్య మరణం
# వైద్య రంగానికి తీరని లోటు

**మెడికల్ కళాశాల స్థాపనలో ఆయనది కీలక పాత్ర :ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం**

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
డాక్టర్ రామసుబ్బయ్య గారి మరణం వైద్య రంగానికి, అనంతపురం జిల్లాకు తీరని లోటని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రామసుబ్బయ్య గారి మరణ వార్త తెలిసిన తర్వాత చాలా బాధ కల్గించిందన్నారు. వైద్య రంగంలో ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి వ్యక్తిగత వైద్యులుగా కూడా ఆయన పని చేశారన్నారు. అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల స్థాపన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వైద్య రంగాన్ని ఆయన వ్యాపార దృక్పతంతో పాటు కాకుండా సేవా రంగంగా చూశారన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ఎంతో మంది వైద్యులు ప్రజలు సేవలందించారన్నారు. అలాంటి వైద్యున్ని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



డాక్టర్ రామసుబ్బయ్య

## డాక్టర్ రామసుబ్బయ్య మృతికి 'అనంత' సంతాపం

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**ప్రముఖ వైద్యులు డాక్టర్ రామసుబ్బయ్య మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య రంగంలో సేవే పరమావధిగా డాక్టర్ రామసుబ్బయ్య చివరి క్షణం వరకు కొనసాగారని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం జిల్లాకు తీరనిలోటని తెలిపారు. డాక్టర్ రామసుబ్బయ్య వైద్యుడే కాకుండా గొప్ప మానవతావాది అని, అనంతపురంలో మెడికల్ కళాశాల రావడంలో ఆయన శ్రమ ఎంతో ఉందన్నారు. వైద్య రంగంలో అపారమైన సేవలు అందించారని, రెడ్‌క్రాస్ సంస్థతో పాటు అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్‌గా చేసిన సేవలు మరువలేనివని అనంత పేర్కొన్నారు. ఆయన అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


## డాక్టర్ రామ సుబ్బయ్య పార్థివ దేహానికి
# నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షుడు





**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని స్థానిక స్వగృహం నందు డాక్టర్ రామ సుబ్బయ్య గారి పార్థివ దేహానికి అనంతపురం కాంగ్రెస్ పార్టీ తరపున డిసిసి జిల్లా అధ్యక్షుడు వై.మధు సూదన్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి ప్రసాదిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**మెడికల్ కళాశాల వ్యవస్థాపనలో ప్రముఖ పాత్ర**
ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు వై.మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ సుబ్బయ్య మృతి వైద్య రంగానికి తీరని లోటన్నారు. అనంతపురం మెడికల్ కళాశాల వ్యవస్థాపనలో ప్రముఖ పాత్ర పోషించిన రామసుబ్బయ్య మరణించడం విచారకరమన్నారు. వైద్యం పట్ల, పేదల పట్ల నిర్దిష్టమైన ఆలోచనలు కలిగిన ఇలాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని గుర్తు చేశారు. వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని, అప్పుడే వైద్యం అందరికీ అందుబాటులో ఉంటుందని అహర్నిశలు ఆలోచించిన వ్యక్తని కొనియాడారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం కోసమే నిరంతరం కృషిచేశారని అలాంటి వ్యక్తి మరణించడం శోచనీయమన్నారు. ఉచిత ప్రభుత్వ మెడికల్ కాలేజీల కోసం, మొదటి వ్యక్తిగా వైద్య రంగానికి ఎంతగానో కృషి చేసిన డాక్టర్ రామసుబ్బయ్య మరణం వైద్య రంగానికే కాకుండా పేద ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ పాల్గొన్నారు.



డాక్టర్ రామ సుబ్బయ్య

# నందిగామలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్18 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం పాత బస్టాండ్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ ప్రాంగణంలో నందిగామ పాస్టర్స్ ఫెయిత్ ఫైర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని, అన్ని మతాలు మానవత్వం, ఐక్యతను బోధిస్తాయని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించగా, పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని విశ్వాసులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, పాస్టర్స్ ఫెయిత్ ఫైర్ ఫెలోషిప్ నాయకులు, క్రైస్తవ సంఘ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలు నందిగామలో మత సామరస్యాన్ని, సోదరత్వాన్ని మరింత బలోపేతం చేశాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# నడిరోడ్డుపై కారులో అగ్ని ప్రమాదం..

## అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం ఐతవరం శివారు మద్రాస్ ఫిల్టర్ కాఫీ హోటల్ సమీపంలో శుక్రవారం ఉదయం గుడివాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. కారులో నుంచి పొగలు రావడం గమనించిన నలుగురు యువకులు వెంటనే అప్రమత్తమై వాహనాన్ని రోడ్డు పక్కకు ఆపారు. అనంతరం అగ్నిమాపక శాఖకు మరియు సమీప టోల్ ప్లాజా సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న టోల్ ప్లాజా సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక పరికరాల తో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవ డంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే కారు పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండావాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# నందిగామలో 'అఖండ తాండవం-2' చిత్ర ప్రదర్శనకు హాజరైన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణంలోని విజయ టాకీస్‌లో గురువారం నాడు కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 'అఖండ తాండవం%-%2' చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా థియేటర్ పరిసరాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.సినిమా వీక్షణ అనంతరం ఆమె మాట్లాడుతూ, ధార్మికవిలువలు, సనాతన సంస్కృతి, ధైర్యం మరియు న్యాయానికి ప్రతీకగా ఈ చిత్రం రూపొందించబడిందని ప్రశంసించారు. సమాజానికి మంచి సందేశాన్ని అందించే ఈ సినిమా కుటుంబ సమేతంగా వీక్షించదగినదని పేర్కొన్నారు. చిత్ర బృందానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే తో కలిసి సినిమాను వీక్షించారు.

# నందిగామలో 40 ఏళ్ల చరిత్రను సృష్టించిన కాకతీయ-అపోలో విద్యాసంస్థలు: కాపా రవీంద్రబాబు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలో కాకతీయ అపోలో విద్యాసంస్థలు 40 సంవత్సరాల సుదీర్ఘ విద్యా చరిత్రను సృష్టించాయని సంస్థల వ్యవస్థాపకులు కాపా రవీంద్రబాబు అన్నారు. గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అనేక మంది విద్యార్థులను ఉత్తమ భవిష్యత్తుకు తీర్చిదిద్దిన ఘనత కాకతీయ విద్యాసంస్థలకే దక్కిందన్నారు. భారతదేశంతో పాటు అమెరికా, లండన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి ప్రపంచ నలుమూలల దేశాల్లో తమ విద్యార్థులు స్థిరపడ్డారని తెలిపారు. కాకతీయ విద్యాసంస్థల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు 2019లో సీబీఎస్ఈ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు.కాకతీయ%-%అపోలో సంస్థల అభివృద్ధికి తమ కుటుంబం నిరంతరం కృషి చేసిందని, ఇక్కడ చదివే విద్యార్థులలో ఎక్కువ మంది రైతుకుటుంబాల నుంచి వచ్చినవారేనని తెలిపారు. కాకతీయ%-%అపోలో విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులకు ఎక్కడ ఉన్నా ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు. భవిష్యత్తులో పాఠశాల తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపా భారతి, డైరెక్టర్లు కాపా కార్తీక్, కాపా స్ఫూర్తి, రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమే

## : ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం ఆమె తమ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.
ఖరీఫ్ 2025-26 సీజన్‌లో కందులు (రెడ్‌గ్రామ్), పెసర (గ్రీన్‌గ్రామ్), మినుములు (బ్లాక్‌గ్రామ్) వంటి పప్పు దినుసుల కొనుగోళ్లను నాఫెడ్ , ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకానికి సంబం ధించి రాష్ట్ర వ్యవసాయ , ఉద్యానవన మార్కెటింగ్ శాఖ జారీ చేసిన G.O.RT.No.804 (తేదీ: 15-09-2025) మరియు కేంద్ర వ్యవసాయ - రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జారీ చేసిన F.No. L-15016/101/ 2025-MPS (176093), తేదీ: 10-12-2025 ఉత్తర్వుల మేరకు మార్గదర్శకాలు విడుదలయ్యా యని వివరించారు. ఈ స్కీమ్ ద్వారా రైతులు తమ పంటలను కనీస మద్దతు ధర (యమ్ ఎస్ పి)కు నేరుగా ప్రభుత్వసంస్థలకు విక్రయించే అవకాశం కలుగు తుందని, మధ్యవర్తుల దోపిడీ లేకుండా నేరుగా కొనుగోళ్లు జరుగుతాయని తెలిపారు. దీనివల్ల పప్పుదినుసుల సాగుకు ప్రోత్సాహం లభించి రైతుల ఆదాయం పెరుగుతుం దని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పంటల తూకం, రవాణా, చెల్లింపులు వేగవంతంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజ నాలే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి మార్గమని తంగిరాల సౌమ్య స్పష్టంచేశారు.

# నందిగామలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

## హెల్మెట్ అవగాహన,నిబంధన లు ఉల్లంఘించిన వారిపై ఫైన్లు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజేశకర్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు నందిగామ పట్టణంలో "వై" జంక్షన్ సమీపంలో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాయుడు, ఎస్ఐ మోహన్ రావు, డబ్ల్యూ ఎస్ఐ మహిత మేడంతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.డ్రైవ్‌లో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. అలాగే లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వారిని గుర్తించి ఫైన్లు విధించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు.

# నందిగామలో దళితులపై దాడులు, తప్పుడు కేసులు

## వైయస్సార్ కాంగ్రెస్ ఎస్ సి సెల్ నేతల విమర్శలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గంలో జరిగిన మీడియా సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ నాయకులు మంగళపూడి కోటిబాబు, గుడేటిశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పై తీవ్ర విమర్శలు చేశారు. నాయకుల ఆరోపణల ప్రకారం, నందిగామ నియోజక వర్గ దళితులు తప్పుడు కేసులు పెట్టడం, బెదిరింపులు, అణచివేతల పరిస్థితుల్లో ఉన్నారు. వరదల సమయంలో ప్రజలకు సహాయం అందించడం లో ఎమ్మెల్యే విఫలమయ్యారని, నష్టపరిహారం కోసం కాగితాలు మాత్రమే తీసుకొని నిజమైన సహాయం అందించలేదని నాయకులు పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ఎస్ సి సెల్ నేతలు, తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ నాయకత్వం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం దళితులను ఉపయోగిస్తున్నట్టు ఆరోపించారు. అలాగే, మాదుగుల నాగరత్నమ్మ, పాకాలపాటి కృష్ణ (కిరణ్) వంటి దళితుల ఘనతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ తమ ప్రయత్నాలుగా చూపుతున్నట్టు పేర్కొన్నారు.
సమావేశంలో పాల్గొన్న ముఖ్య నేతలు: పాపట్ల స్వామి, పాకాలపాటి కృష్ణ, పెసరమెల్లి స్టాలిన్, పోతురాజు, మాదుగుల మనోహర్, మార్గపుడి శ్రీనివాసరావు, వేమవరపు పురుషోత్తం, ముప్పాళ్ల సత్యనారాయణ, నంద్రు సంగమేశ్వరావు, మరుగురి బాబు తదితరులు.
నాయకుల ప్రకటన ప్రకారం, దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కృషి చేస్తోందని, స్థానిక ఎమ్మెల్యేపై తక్కువ పటిష్టమైన అవినీతి, తప్పుడు ఆరోపణలు రాజకీయంగా చేయబడ్డాయని అన్నారు.

# గతంలో పత్తికొండ పట్టణ తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు

## పత్తికొండ ప్రజలకు నేడు ఇబంది లేకుండా త్రాగునీరు అందించిన ఎమ్మెల్యే కేఈశ్యాం కుమార్





**పత్తికొండ ప్రతినిధి, డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)** గురువారం రోజున,గతంలో పత్తికొండ పట్టణం త్రాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను చూసి.. నేడు పత్తికొండ ప్రజల తాగునీటి ఇబ్బంది కలగకుండా రోజు మార్చి రోజు ప్రతి ఇంటికి త్రాగునీరు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం కొత్తపల్లి రిజర్వాయర్ నుండి 3 కోట్లతో జలజీవన్ మిషన్ కింద పత్తికొండ పట్టణానికి త్రాగునీరు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. పత్తికొండ మండలం కొత్తపల్లి రిజర్వాయర్ దగ్గర నుండి పైప్లైన్ ద్వారా పత్తికొండ పట్టణానికి తాగునీటి నివారణ కోసం 3 కోట్ల రూపాయలతో తాగునీటి పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ పత్తికొండ పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించింది కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. గతంలో 2009 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కొత్తపల్లి దగ్గర ఫిల్టర్ బెడ్లు ను ఏర్పాటు చేసింది.కానీ వాటిని గత ప్రభుత్వం వాటిని మార్చకుండా కనీసం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సర్వీస్ కూడా చేయించకుండా అలాగే నీటిని కొలయాలకుల వదిలారు, దానివలన ప్రజలు అనారోగ్యాలకు గురి కావడం జరిగింది అన్నారు. అలాగే ఎన్నో ఏళ్ల నుండి ఆయకట్టుని వదిలేసిన రైతులు నేడు ఆయకట్టలను సాగు చేసుకుంటున్నారు. దీనికి కూటమి ప్రభుత్వం చెరువులను నింపడంతో గ్రౌండ్ వాటర్ పెరిగి బోర్లు ద్వారా మరియు చెరువు ఆయకట్టల ద్వారా రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారని అందుకు కూటమి ప్రభుత్వం కృషి అని అన్నారు. అలాగే పత్తికొండ ప్రజలకు త్వరలో కుటుంబంతో ఆహ్లాదకరంగా గడిపేందుకు పార్కులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక,కూటమి నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ కార్యక్రమం

## నిర్వహించిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్





**పత్తికొండ ప్రతినిధి, డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్ )** పత్తికొండ పట్టణం లో గురువారం,ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు ఏర్పాటు చేసినటువంటి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కెయి శ్యామ్ కుమార్ మరియు %=ణూ% ముఖ్యమంత్రి %NDA% కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడీ సూపర్వైజర్స్ మరియు టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మొబైల్స్ ను అందించడం జరిగినది, గురువారం పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే చేతుల మీదగా పత్తికొండ నియోజకవర్గం లో ఐదు మండలాలకు ఒక్కొక్క మొబైల్ ఖరీదు 14,000 రూపాయలు చొప్పున మొబైల్స్ ను అందించడం జరిగినది, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ శ్యాం కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడి సూపర్వైజర్స్ కు మరో టీచర్స్ కు మొబైల్స్ అందించడం జరిగినది అలాగే అంగడి వాడి సూపర్వైజర్స్ మరియు టీచర్స్ మాట్లాడుతూ ప్రతిరోజు మేము అంగడి వాడి కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని గురువారం మాకు సాంసంగ్ గెలాక్సీ %a36 5G% మొబైల్స్అందించారు తెలుగుదేశం పార్టీకి మేము ఎప్పుడు అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన విజయవంతం చేయడం జరిగినది.

# పేర్ల మార్పుతో మోదీ ఉన్మాద చర్యలు

## ఉపాధి పథకం చట్టసవరణతోనిర్వీర్యం.గాంధీజీని అవమానించడమే

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బిబి రాముడు

**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

గురువారంరోజున,మాట్లాడుతూ. ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును తొలగించేందుకు కేంద్రం చేస్తున్న చట్టసవరణలు ప్రమాదకరమని విమర్శించారు. ఇది కేవలం పేరు మార్పు కాదు,ఉపాధి హామీని హక్కు నుంచి దయాదాక్షిణ్యంగా మార్చే కుట్ర అని అన్నారు. 100 రోజుల ఉపాధి కూడా కల్పించలేని ప్రభుత్వం పేర్ల మార్పులపై దృష్టి పెట్టడం సిగ్గుచేటన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం ముసుగులో పేదల కడుపులు కాల్చే కుట్రలను సహించేది లేదు,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని రూపకల్పన చేస్తున్నామని నిన్న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ అనే బిల్లును తీసుకువచ్చి పేదల కడుపులు కాల్చే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని ఈ చర్యను తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కలూరు మండల కార్యదర్శి బి బి రాముడు హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు



సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఏమీ లేవని అవి మెరుగుపడ్డాయని పార్లమెంట్లో చెప్పడం చాలా దుర్మార్గమైన చర్యని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 2022 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన పార్లమెంటరీ కమిటీ సూచించిన సిఫార్సులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదని, 150 పని దినాలు పెంపు, కూలి రేట్లు పెంపుదల వాటిని పక్కన పెట్టిందన్నారు. ఈ చట్టాన్ని రాను రాను ఎత్తివేసే దిశగా రాష్ట్రాలపై పెను భారం మోపే విధంగా 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాల భరించాలనడం మోడీ ప్రభుత్వం తనబాధ్యతనువిస్మరిస్తున్నదన్నారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ కూలీలు, పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, ఇంకా వలసలు తీవ్రమయ్యే పరిస్థితులు లేకపోలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆర్థిక భారం కూడా పడుతుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా నోరు మెదిపి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతే ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని మీరు సమర్థించినట్లే అవుతుందని దీన్ని పేద ప్రజలు క్షమించరని ఆయన హితవు పలికారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాలతో పాటు ఇతర ప్రజా సంఘాలను కూడగట్టి ఐక్య ఉద్యమాలు చేస్తామని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మెగా లోక్ ఆదాలత్‌లో నందిగామ పోలీస్ స్టేషన్ టాప్ ర్యాంక్




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**





నందిగామలో 2025 సంవత్సరం మెగా లోక్ ఆదాలత్ విజయవంతంగా జరిగింది. జిల్లా మొత్తం కేసుల పరిశీలనలో నందిగామ కోర్ట్ మరియు నందిగామ పోలీస్ స్టేషన్ మొదటి స్థానం సాధించింది. ఈ విజయం వెనుక ప్రధాన కారణం, నందిగామ టౌన్ సి ఐ వైవివెల్ నాయుడు కృషి. కేసులను పరిష్కరించడంలో ఆయన విశేష శ్రమ చూపి, ప్రతి సమయాన్ని పోలీస్ స్టేషన్ పని, ప్రజా సేవలకు కేటాయించారు. స్టేషన్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి సమర్థవంతమైన సేవలు అందిస్తూ, ప్రజలకు మానవతా దృష్టితో సహాయం చేశారు.జిల్లా జడ్జి %ూ%.శ్రీనివాస్ నాయుడు, ఏ డి యమ్ కోర్ట్ జడ్జి %+%.వందన, సబ్ జడ్జి %ఎ%.సత్యలక్ష్మి ప్రసన్న మరియు కోర్ట్ సిబ్బంది కలిసి సి ఐ వైవివెల్ నాయుడు ను శాలువలతో, పుష్పగుచ్ఛాలతో గౌరవించి అభినందించారు. జిల్లా జడ్జి ప్రకారం, నందిగామ పోలీస్ స్టేషన్ మెగా లోక్ ఆదాలత్ లో టాప్ 1 ర్యాంక్ సాధించింది. పోలీస్ సిబ్బంది కూడా సి ఐ నాయుడు ను అభినందిస్తూ, వారినాయకత్వం మరియు ప్రజా సేవా భవిష్యత్తు ను ప్రశంసించారు.



# ఓర్వకల్లు మండల పరిధిలోని పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ జి.ఓంకార్ యాదవ్





**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

గురువారం రోజు,ఎంఈఓ జి.ఓంకార్ యాదవ్ MPPS ఓర్వకల్లు కాల్వ, హుసేనాపురం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, అసెస్మెంట్ బుక్స్ కరెక్షన్, లెసన్ ప్లాన్స్, G-FLN 75 డేస్ యాక్షన్ ప్లాన్, మార్క్స ఎంట్రీలను పరిశీలించారు. అలాగే రైస్, చిక్కి ఎక్స్పైర్ డేట్, ఎగ్స్ స్టాక్, MDM రిజిస్టర్‌ను తనిఖీ చేసి, విద్యార్థుల పఠన నైపుణ్యాన్ని పరిశీలించారు. Mid Day Meal నిర్వహణపై సూచనలు చేశారు.

# లక్ష్యసాధన కోసం ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి: హెచ్ఎం సునీత

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం లో హెచ్ఎంసునీత జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు లక్ష్యం ఉన్నతంగా నిర్దేశించుకోవాలని.. అలాగే లక్ష్యసాధన కోసం ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని హెచ్ఎం సునీత విద్యార్థులకు సూచించారు. కెరీర్ గైడెన్స్ పై గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పేందుకు ఉపాధ్యాయ బృందం వినూత్నంగా ఇంటర్వ్యూ రూపంలో కార్యక్రమాన్ని రూపొందించారు. ఇంటర్వ్యూలో ఏడవ తరగతి విద్యార్థిని మనుష్విని యాంకర్ గా ప్రధానోపాధ్యాయుని సుని తను తన లక్ష్యసాధనకు.. ప్రధానోపాధ్యాయినిగా హోదా వరకు వచ్చేందుకు ఆమె చేసిన కృషి ఇంటర్వ్యూ చేస్తూ వివిధ ప్రశ్నల రూపంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అడిగి



తెలుసుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని సునీత మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల స్థాయిలోనే తాము చేరుకోవలసిన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని.. అందుకు అనుగుణంగా లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. తమ చుట్టూ ఉన్న ఉన్నత విద్యావంతుల సూచనలు సలహాలతో పాటు ఉపాధ్యాయులు మార్గనిర్దేశంలో విద్య నాభ్యసించినప్పుడు తాము అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోగలరని వివరించారు. అంతకుముందు పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాజర్ అలీ విద్యార్థులు తమ బలాలు బలహీనతలను గుర్తించుకొని తమకు ఆసక్తిగల రంగాలలో రాణించేందుకు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి...: సిపిఐ

### జివో నెం: 590, 107, 108లు రద్దు చేయాలి... : పి.రామచంద్రయ్య

**పత్తికొండ ప్రతినిధి, డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

గురువారం,పత్తికొండ:- పి.పి.పి., విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, జీవో నెంబర్ 590,107,108 లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ పత్తికొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్తంభాల వరకు ప్రదర్శన నిరసన ధర్నా నిర్వహించారు.




ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలని,కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించాలని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆగేంత వరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం నబి రసూల్ డి రాజా సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభిస్తే నేడు కూటమి ప్రభుత్వం అందులో పది ప్రభుత్వ వైద్య కళాశాలలో పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణను సమర్థిస్తూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే వైద్య కళాశాలలు తక్షణం నిర్మాణం జరుగుతాయని, మెడికల్ సీట్లు అందరికీ అందుబాటులోకి వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. యువతరం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ గత ప్రభుత్వం చేసిన తప్పుడు జీవోలను రద్దు చేస్తామని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రజలందరికీ సంక్షేమాన్ని మరింతగా అమలు చేస్తామని హామీలు ఇచ్చి 18 నెలలు గడుస్తున్నా ఆ హామీల అమలకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అని పెద్ద బోర్డు పెట్టి ప్రైవేటీకరించిన వారి పేరు చిన్నగా పెడతామని, ప్రైవేట్ వారు పెట్టుబడులు పెట్టినప్పటికీ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ అంతా ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెప్పడం తాడిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసమని చెప్పినట్లుగా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలోకి తీసుకువచ్చిన వెంటనే అవన్నీ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి పేదవర్గాలకు వైద్య విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు కొరత వలన మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తున్నామని చెబుతున్నదంతా అబద్ధమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల పదహారువేల కోట్ల రూపాయలు అప్పు చేసిందని ఆ సొమ్ము ఎందుకు ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించు కోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరిస్తూ పిపిపి విధానాన్ని తీసుకురావడం వలన ఆంధ్ర రాష్ట్రంలోని అల్పాదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేయడం వలన దీనికి అనుసంధానంగా ఏర్పడే బోధన ఆసుపత్రులలో ప్రజలకు అందించే ఉచిత వైద్య సేవలు కూడా దక్కవని తెలిపారు. కూటమి ప్రభుత్వం కేవలం రూ. 3500 కోట్లను మెడికల్ కళాశాలలకు కేటాయించలేక ప్రైవేటు వారికి దారాదత్తం చేయడం దారుణమని విమర్శించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలను అమలను వెనక్కి తీసుకోకపోతే ప్రజలందరినీ సమీకరించి ఉద్యమాన్ని మేడంతో ఉధృతం చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రైవేటు వారికి దారాదత్తం చేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రైవేటీకరణను నిలుపు చేయడానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి అధ్యక్షా జరిగినది కార్యక్రమం పాల్గొన్నవారు సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సురేంద్ర కుమార్ కారన్న గురుదాస్ రామాంజనేయులు కృష్ణ గిడ్డయ్య గౌడు రంగన్న జోలాపురం కాశి నెట్టికంటయ్య నాగరాజు అన్వేష్ పెద్దయ్య శివ ఎం కే సుంకన్న తదితరులు పాల్గొన్నారు



# ఆదోని జిల్లా సాధన జేపీసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

### 9వ రోజు ఆదోని జిల్లా - మా హక్కు

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):**




ఆదోని జిల్లా సాధన జేపీసీ ఆధ్వర్యంలో 9వ రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమొక్రసీ చంద్ర పుల్లారెడ్డి వర్గం ఏసేపు, అనీఫ్, జయరాజు,సాంసోను, షద్రక్, రవి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేపీసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, సత్యనారాయణ రెడ్డి, సత్తన్న నాయకులు లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు కురువ సంఘం నాయకులు డాక్టర్ సత్యన్నా మెకానిక్ బీరప్ప హనుమంతు మరియు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మల్లికార్జున, వెంకప్ప ,పి ఓ డబ్ల్యు మనీ నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు కృష్ణ, ఉదయ్, ఆఫ్రిది రఘునాథ్, మహేంద్ర,నల్లారెడ్డి, సురేంద్ర, వెంకటేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి

**-ఎమ్మెల్యే అమిలినేని**

- పోలియో చుక్కల పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ అధికారులు




**అనంతపురం(కళ్యాణదుర్గం), డిసెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**

ఈ నెల 21న ఆదివారం రోజున ఉదయం నుంచి అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి 5 సంవత్సరాల చిన్న పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. గురువారం ప్రజావేదిక నందు డిప్యూటీ డీఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సీడీపీఓలు లక్ష్మీప్రసన్న, పద్మావతి, వైద్య శాఖ అధికారులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ సీనియర్ నాయకులు, చౌలం మల్లికార్జున, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, ఇతర నాయకుల చేతుల మీదుగా పోలియో చుక్కలు పోస్టర్లను విడుదల చేశారు.

**రెండు చుక్కలు వారి నిండైన జీవితం కోసం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుమాట్లాడుతూ స్థానిక నాయకులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు విధిగా ఈ నెల 21న ఆదివారం ఉదయం నుంచే చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.. ఈ రోజు నుంచే గ్రామాల్లో అవగాహన కల్పించి తప్పకుండా ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వారి నిండైన జీవితం కోసం వేయించాలని తెలిపారు.

## అంబేద్కర్ కాలనీ పరిశీలించిన మున్సిపాల్ కమిషనర్





**గుత్తి డిసెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ 20వ వార్డు యందు డ్రైనేజీ, కాలువల యందు పరిశుభ్రత, వీది లైట్లు, వాటర్ సప్లై, శానిటేషన్ పనులు, సందర్శన చేసిన కమీషనర్ బి.జబ్బార్.మియా , డి.ఈ.ఈ హేమచంద్ర టి.పి.ఓ మారుతి ప్రసాద్ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి ప్రసాద్ , మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా వార్డు స్థానిక గుంతకల్లు రోడ్డు నుండి అంబేద్కర్ కాలనీ కి వెళ్లే రోడ్డు హెచ్చు, తగ్గు ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. సదరు మిషయాన్ని మునిసిపల్ కమీషనర్ సంబంధిత అధికారులు ప్రజల కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి ఆర్.అండ్.బి డిపార్ట్మెంట్ వారి ద్వారా సదరు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. వార్డు యందు డ్రైనేజీలు , వీధి దీపాలు, పడిపోయిన ఇండ్ల వలన సమస్యలు వచ్చే పరిస్థితులను వివరయించారు. ప్రధాన ప్రజలు తిరుగు రోడ్ల యందు గల మరమ్మత్తులు, పాత శివసాగర్ హెూటల్ క్రింద నుండి మురుగు నీరు ప్రవహించే డ్రైనేజీ సమస్యను వివరయించారు. కమీషనర్ మునిసిపల్ అధికారులు సదరు త్వరలోనే పరిష్కారమయ్యే విజ్ఞప్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమీషనర్ బి. జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిల్ కాశీనా టిడిపి ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ కృష్ణ గోపాల్ టిడిపి సీనియర్ నాయకులు చిన్న అంజనేయ రమేష్ బాబు రవి లక్ష్మీనారాయణ భీమ్లింగా తిమ్మప్ప కంబగిరి, టిడిపి నాయకులు, వార్డు వాసులు పాల్గొన్నారు.

## అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు




**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)**

విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు 18 వ మహాసభలను జయప్రదం చేయాలని అనంతపుర%శీ% రూరల్ మండలం కందుకూరు పంచాయితీలో ఉన్న జంగాలపల్లి ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్లో పని చేస్తున్నటువంటి హమాలీ కార్మికులు పేర్కొన్నారు. ఈనెల డిసెంబర్ 31 నుంచి జనవరి 04 వరకు మహాసభలు జరుగుతాయని తెలిపారు. అందులో భాగంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు గురువారం కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

**బిజెపి ప్రభుత్వం గోడౌన్ ను మూసేసింది**

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు మాట్లాడుతూ జంగాలపల్లి ఫుడ్ కార్పొరేషన్ ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుందాం అని సూచించారు.గతంలో ఈ గోడౌన్ లో దాదాపు 500 మంది హమాలీలు పనిచేస్తుండేవారని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోడౌన్ మూత వేసే విధంగా చర్యలు చేపట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి హమాలి కార్మికులు ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, వీటి పైన కూడా మనమహాసభ చర్చించబోతుందన్నారు.

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిల భారత మహాసభలు ఆంధ్రప్రదేశ్ లో జరగడం మన రాష్ట్రానికే గర్వ కారణమని తెలిపారు. స్వాతంత్రోద్యమ వారసత్వంలో పుట్టి కార్మికవర్గ ఆశయానికి అంకితమైన సంస్థ సిఐటియు అని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రధాన కేంద్రమైన విశాఖ ఈ మహాసభలకు వేదిక కానుందన్నారు. దేశం నలుమూలల నుంచి కాకలు తీరిన కార్మిక నాయకులు కొలువు దీరనున్నారని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**ఎందుకీ మహాసభలు? ఏమిటి సిఐటియు ప్రత్యేకం?**

దేశవ్యాప్తంగా యావత్తు కార్మికవర్గాన్ని ఐక్యపర్చడం సిఐటియు ఆశయమన్నారు. కార్మిక, కర్షక ఐక్యతతో పెట్టుబడిదారీ విధానాన్ని కూల్చి, కార్మిక రాజ్యాన్ని స్థాపించడం సిఐటియు లక్ష్యమని కొనియాడారు. ఈ ఆశయ సాధన ద్వారానే కార్మిక వర్గం నేడు ఎదుర్కొనే సర్వ సమస్యలను పరిష్కరిస్తుందని, సోషలిజం ఒక్కటే నేటి సమస్యలకు సరైన మార్గమన్నారు.

**విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం**

'ఐక్య పోరాటం' నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన ఉందని తెలియజేశారు. 1974 చారిత్రాత్మక రైల్వే పోరాటం నుంచి నేటికీ కొనసాగుతున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం వరకూ అన్ని సమరశీల పోరాటాల్లో సిఐటియు అగ్రభాగంలో ఉందన్నారు. నిరంకుశ పాలనకు నిదర్శమైన 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని దేశంలోనే ఎదిరించిన ఏకైక ట్రేడ్ యూనియన్ సిఐటియు అని కొనియాడారు. కార్మిక హక్కులన్నీ కాలరాచినా ఇతర సంఘాలన్నీ ఎమర్జెన్సీకి భజన చేశాయని మండిపడ్డారు. ఎమర్జెన్సీని మించి మోడీ ప్రభుత్వం నేడు కార్మిక వర్గంపై దాడి సాగిస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా సిఐటియు రాజీ లేకుండా పోరాడుతోందన్నారు. 1991 నుంచి కేంద్రంలోని ప్రభుత్వాలు సరళీకరణ విధానాలు అమలు చేస్తున్నాయని, పెట్టుబడిదారులకు పెద్ద పీట వేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని భారీ పరిశ్రమలు, భూములు, గనులు, సముద్ర తీరం మొదలైనవన్నీ కారుచౌకగా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు భజన చేస్తున్నాయని, ఈ సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న సంస్థ సిఐటియు అని తెలిపారు.

**నాలుగు లేబర్ కోడ్లతో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు**

గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలోని బిజెపి మోడీ, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ప్రజావ్యతిరేక పాలన చేస్తున్నాయని, బిజెపి హిందు మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెచ్చి పాలన సాగిస్తోందన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని, 29 కార్మిక చట్టాలు మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అనంతరం జెండా ఆవిష్కరించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిఐటియు మండల నాయకులు పుష్పరాజు, హమాలీలు నార్పరెడ్డి, చిన్నరాయుడు, సన్నప్పయ్య, హుస్సేన్ పీర, సుబ్బరాయుడు, గోపాల్, ఆదినారాయణ, మధు, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు





**గుత్తి**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు సుంకన్న ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన గుత్తి ఎస్సై సురేష్ హాజరై బాలికల పాఠశాల తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ..విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు అనంతరం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయులు దేశాయి నాగరాజు, శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మండల స్థాయిలో రాణించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 20 న అనంతపురం లో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొంటారని తెలిపారు. మండల వ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన సైన్స్ నమూనాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన నమూనలలో టీచర్స్ నుంచి బి.శ్రీనివాసులు, వసంత రాణి,విద్యార్థుల నమూనాలలో భార్గవి, శ్రీవత్సవ , గ్రూపులలో చక్రధర్, సంతోష్, లిఖితా,ధనుష్, తస్లీం, స్వప్న ల నమూనాలు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న,చెట్నేపల్లి ప్రధానోపాధ్యాయుడు దేశాయి నాగరాజు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు బండి శ్రీనివాసులు, రవి రాధిక,ఉపాధ్యాయులు శ్రీధర్ గౌడ్,శామ్యూల్ ప్రతాప్,ఖాజా బాషా మరియు మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవాడలో పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**

డిసెంబర్ 21వ తేదీన గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా అమలు చేయుటకు విధివిధానాలపై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమం విజయవాడ పట్టణంలోని అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు మరియు బూత్ వాలంటీర్లకునిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ, పుట్టిన శిశువుల నుండి అయిదేళ్ల లోపు పిల్లలం దరికీ అదనంగా రెండు చుక్కల పోలియో డోస్ తప్పనిసరిగా వేయాలని తెలిపారు. తీవ్రమైన జలుబు, దగ్గు లేదా జ్వరం ఉన్న పిల్లలకు మాత్రమే వైద్యుని సలహా మేరకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 966 పోలియో బూత్స్ ద్వారా 2,48,900 మంది పిల్లలకు లక్ష్యంగా పెట్టుకొని ఈ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కావున ప్రజలు, తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి సహకరించి తమ పిల్లలకు తప్పనిసరిగా అదనపు పోలియో చుక్కలు వేయించ వలసిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ రావు డాక్టర్ బాబు శ్రీనివాసరావు డాక్టర్ గోపాలకృష్ణ వైద్యాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డా.ఎన్టీఆర్ యుహెచ్ఎస్‌లో పరిశోధనలకు ఊపిరి

### - 125 ఉత్తమ పరిశోధక అవార్డు దరఖాస్తుల పరిశీలన





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, డిసెంబరు 18: (రిపబ్లిక్ న్యూస్)**

డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (డా.ఎన్టీఆర్ యుహెచ్ఎస్)లో పరిశోధన కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. విశ్వవిద్యాలయం ఆ సి హాలులో గురువారం పరిశోధనా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి వైస్ ఛాన్సలర్ డా.పి.చంద్ర శేఖర్, రిజిస్ట్రార్ డా.వేమిరెడ్డి రాధిక రెడ్డి, పరిశోధన %డ% అభివృద్ధి డైరెక్టర్ డా.ఎం.లక్ష్మీ సూర్య ప్రభ హాజరయ్యారు. ఉత్తమ పరిశోధకుడి అవార్డు కోసం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని వైద్య కళాశాలల నుంచి ఫ్యాకల్టీ సభ్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పంపిన మొత్తం 125 దరఖాస్తులను పరిశోధనా కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డా.ఎల్లాప్రగడ సుబ్బారావు పుట్టినరోజును పురస్కరించుకొని లిలి2026 జనవరి 12న 'పరిశోధన దినోత్సవం'లిలిగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆ రోజున ఉత్తమ పరిశోధనలకు అవార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో అనుబంధ వైద్య కళాశాలలకు పరిశోధనా గ్రాంట్ల మంజూరుకు మార్గదర్శకాలురూపొందించడం, వైద్య సంస్థల్లో ఇంక్యుబేషన్ సెంటర్ల అభివృద్ధి, విశ్వవిద్యాలయ పరిశోధనా విధానం రూపకల్పన, మేధో సంపత్తి హక్కులు (ఐపీఆర్) అమలు, వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలపై చర్చించారు. రాష్ట్రంలో వైద్య పరిశోధనలకు ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని అధికారులు పేర్కొన్నారు.

## బాలయ్య నటన అద్భుతం: శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**

బెంగళూరులోని ఫోరం మాల్ లో ఉన్న పి వి ఆర్ డైరెక్టర్స్ కట్ థియేటర్‌లో గురువారం ప్రదర్శితమైన అఖండా–2 చిత్రాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వారి అల్లుడు డా.సూర్య వంశీ తో కలిసి వీక్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, నటసింహం నందమూరి బాలకృష్ణ నటన అత్యంత అద్భుతంగా ఉందని ప్రశంసించారు. "బాలయ్య బాబుకు బాలయ్య బాబే సాటి" అని పేర్కొంటూ, కథనంలో ఆయన ప్రదర్శించిన ప్రతిభ ప్రతి సన్నివేశంలో ప్రతిఫలించిందని అన్నారు. సినిమాలోని కథనం, నటన, నేపథ్య సంగీతం అన్నీ సమన్వయంతో సాగుతూ ప్రేక్షకులనుఉత్సాహపరిచాయని తెలిపారు. ప్రతి సన్నివేశం ఉత్కంఠను రేకెత్తించేలా ఉండటంతో అఖండా–2 ఒక విశిష్టమైన సినీ అనుభూతిగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మొబైల్ లోని యాప్ ద్వారా ఫోటో మార్ఫింగ్

## సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్న ఇద్దరు మహిళలు అరెస్ట్ -ఇన్స్పెక్టర్ రమేష్ బాబు


**నంద్యాల క్రైం, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** గత కొద్ది రోజులుగా కోవెలకుంట్ల, సంజామల, రేవనూరు, ఆళ్లగడ్డ పరిధిలో పని చేసిన, ఇపుడు చేస్తున్న పోలీసు అధికారుల పోలీసు దుస్తులలో ఉన్న ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లో తరచు పదే పదే పెడుతూ ఉండిన ఇద్దరు మహిళలను కొలిమిగుండ్ల పోలీసు ఇన్స్పెక్టర్ రమేష్ బాబు 17.12.2025 న సాయంత్రము 04.30 గంటల సమయములో కోవెలకుంట్ల నందు అరెస్ట్ చేసి మార్ఫింగ్ కొరకు వాడుతున్న రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఉయ్యాలవాడ చెందిన బందెల స్పందన, బందెల మారతమ్మ అను నిందితులను పోలీసులు



అరెస్టు చేసి వారి నుండీ వివో, కార్బన్ మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరు కొద్ది రోజులుగా పోలీసు అధికారుల ఫోటోలు తారుమారు చేసి పేస్ బుక్ తదితర సోషల్ మీడియా అకౌంట్ లను ప్రారంబించి పోలీసు అధికారులు , సిబ్బంది ఫోటోలను మార్ఫింగ్ చేసి నిత్యం పదే పదే పెడుతూ ఉండడం తో తేది 07.09.2025, 26.11.2025న కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ లో రెండు కేసులు నమోదైనవి.

అంతే కాక వీరు ఇద్దరు తేది 06.05.2025 న కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ లో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి పోలీసుల పైన దౌర్జన్యం చేసినందుకు కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడము జరిగింది. పై ముద్దాయిలు పదే పదే నేరము లు చేయడానికి అలవాటు పడి ఇప్పటికి 03 కేసులలో నిందితులు గా ఉన్నందున వీరిపై జిల్లా బహిష్కరణ చేయుట కొరకు గౌరవ నంద్యాల జిల్లా కలెక్టర్ కి రిపోర్టు కూడా పంపడము జరుగుతుంది.

# మాజీ సిఎంని కలసిన మాజీ ఎంపి



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఆమె భర్త, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని రాజకీయ పరిస్థితులు, రాబోయే ఉద్యమాలు మరియు ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించగా, పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కీలక అంశాలపై అధినేత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# వాలీబాల్ విజేత చెన్నై

## -చెన్నై టీం కు 20వేలు అందజేసిన టౌన్అధ్యక్షులు వరదరాజులు



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):** మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో మంచాలమ్మ, మారికాంభ దేవర మహోత్సవం సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



నిర్వహించడం జరిగింది. ఈ ఈటోర్నీలో చెన్నై కు చెందిన క్రీడాకారులు మొదటి విజేత గా గెలుపొందాగా రన్నర్ గా కర్ణాటక లోని గిల్లేసుగూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు రన్నర్ గా నిలిచారు. విజేతలకు మంత్రాలయం టౌన్ తెలుగుదేశం ఇంచార్జ్ వరదరాజులు రూ. 20 వేలు రూపాయలు, ఎంపీటీసీ వెంకటేష్ రూ. 10వేలు రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం మండల సెక్రెటరీ కమ్మరి నరసింహులు, రఘు, టైగర్ రఘు, గుడిసె రాజన్న, మద్రి శివ, జగదీష్, టీబీ నరసింహ తదితర తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరిలో యాజమాన్య పద్ధతులు




**బండి ఆత్మకూరు, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్) -**
బండి ఆత్మకూరు మండలం, సోమయాజుపల్లి, ఏ.కోడూరు గ్రామలలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. గురువారం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్,నంద్యాల ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఉమామహేశ్వరిలు పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. సమగ్ర పోషణ యాజమాన్యంతో భూమి సారవంతం పెంచి మంచి దిగుబడిలో పొందాలన్నారు. నేలలో పోషకాల లభ్యత కలిగించే సేంద్రీయ ఎరువులు వాడాలని తెలిపారు. రబిలో సాగుచేసిన పంటల వివరాలు సంబంధిత రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకోవాలని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునందన, ప్రియాంక,నీటి సంఘం సభ్యులు బాలిరెడ్డి, ఓంకారం దేవస్థానం చైర్మన్ చెన్నారెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసరాల నిల్వలపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములో స్టాక్ రిజిస్టర్లు, భద్రత, పరిశుభ్రతపై క్షుణ్ణ పరిశీలన





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 18)**
జిల్లాలో ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర వస్తువుల నిల్వలు సక్రమంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు.

గురువారం కర్నూలు నగరంలోని చాణిక్యపురి కాలనీలో ఉన్న పౌర సరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ గోదామును జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములోని స్టాక్ రిజిస్టర్లు, నిల్వల లెక్కలను క్షుణ్ణంగా పరిశీలించారు.

గోదాములో నిల్వ ఉన్న ధాన్యం మరియు ఇతర



నిత్యావసర సరుకుల భద్రత, నాణ్యత, నిల్వ విధానాలపై గోడౌన్ ఇన్చార్జితో చర్చించారు. గోదాము ఆవరణలో పరిశుభ్రత, శానిటేషన్ పరిస్థితులు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు.

అలాగే గోదాములో ఉన్న చిన్న చిన్న మరమ్మతులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.

స్టాక్ రిజిస్టర్లను రోజువారీగా అప్డేట్ చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకుల నిల్వలు, పంపిణీ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎటువంటి లోపాలు లేదా వ్యత్యాసాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గోడౌన్ సిబ్బందికి సూచించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ నాగమణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ సమస్యల పరిష్కారమే ధ్యేయం

## జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్

**అనంతపురం గ్రామీణం, డిసెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ సమరశంఖం పూరించిందని జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ సూచించారు. వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ సారథ్యంలో నగరంలో గురువారం ప్రత్యేక "రౌండ్ టేబుల్ సమావేశం" నిర్వహించారు. అందులో భాగంగా రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతేకాక పల్లెల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, సాగునీరు, తాగునీరు మరియు ఇతర సామాజిక సమస్యలపై పార్టీ గళాన్ని బలంగా వినిపించాలని నిర్ణయించారు. గ్రామీణ స్థాయిలో కమిటీలను బలోపేతం చేసి, జైభీమ్ రావ్ భారత్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రథమ ప్రాధాన్యతగా రామప్ప నాయక్ పేర్కొన్నారు.



### ప్రజల పక్షాన పోరాడేందుకే జై భీమ్ రావ్ భారత్ పార్టీ

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ మాట్లాడుతూ మా నాయకుడు జడ శ్రావణ్ కుమార్ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి పల్లెను సందర్శిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సేకరించిన సమస్యలపై సమగ్ర నివేదికను రూపొందించి, వ్యవస్థాపక అధ్యక్షులతో చర్చించి త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని సూచించారు. ఎన్నికల సమరంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు జై భీమ్ రావు భారత్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ, జిల్లా కో కన్వీనర్ కురుబ నారాయణ,మహిళా అధ్యక్షురాలు గంట సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షురాలు పామిడి లక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి వెంకటేష్ కలికిరి, తాడపత్రి ఇన్చార్జ్ చుట్టా ప్రసాద్, తాడపత్రి ప్రధాన కార్యదర్శి దుద్దకుంట రమేష్, తాడిపత్రి మండల అధ్యక్షులు పులి వెంకటేష్, గుంటకల్ మండల అధ్యక్షులు రోషన్ కుమార్, పామిడి మండల అధ్యక్షులు సాయి, గార్లదిన్నె మండల అధ్యక్షులు చిన్న, వడ్డే లలిత, వడ్డే చంద్రశేఖర్, వై రామాదేవి, జిల్లా కన్వీనర్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## 2.5 కేజీల గంజాయి, మారుతి షిఫ్ట్ డిజైర్ కారును, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం

## నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ నంద్యాల జావళి ఆల్ఫోన్స్

**నంద్యాల క్రైం, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ కేంద్రంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. 17.12.2025వ తేదీన మధ్యాహ్నము 01.00 గంటల కాలమపుడు నంద్యాల పట్టణ "వై" జంక్షన్ కు సమీపములో ప్రథమ నంది దేవాలయం ఆర్చ్ వద్ద (ఏ1) షేక్ మునీర్ బాషాను అరకుకు చెందిన వ్యక్తి దగ్గర నుండి గంజాయిని కొనుక్కొని తన షిఫ్ట్ డిజైర్ కారులో




నంద్యాల కు తీసుకొని వచ్చి తనకు వరుసకు తమ్ముడైన (ఏ2) షేక్ మహబూబ్ బాషా అనునతనికి గంజాయిని ఇస్తూఉండగా రాబడిన ఖచ్చితమైన సమాచారము మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ గారైన కంబగిరి రాముడు, అతని సిబ్బంది, డిప్యూటీ తహశీల్దార్ గారైన ప్రసాద్, ఎక్సైజ్ ఎస్.ఐ వరప్రసాద్, పంచాయతీదారులతో పాటు అక్కడికి వెళ్ళి సదరు ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదముగా గుర్తించి వారిని తనిఖీ చేయగా వారు గంజాయిని అక్రమముగా కలిగి ఉండినారని, గంజాయిని అక్రమముగా రవాణా చేయడము గాని అక్రమముగా కలిగి ఉండడము గాని గంజాయిని అమ్మడము నేరమని తెలిపి వారిని అరెస్టు చేసి సదరు ముద్దాయిల వద్ద నుండి సుమారు 2.5 కేజీల గంజాయిని, మారుతి షిఫ్ట్ డిజైర్ కారును, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేసి వారి పైన 3వ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసును నమోదు చేయడమైనది.

# పూర్ణకు చివరి వీడ్కోలు

## జుజ్జురూలో నివాళులర్పించిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం జుజ్జురూ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూల పూర్ణచంద్రావు (పూర్ణ) అకాల మరణం పార్టీ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పూర్ణ బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పిం చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పూర్ణ అందించిన సేవలు మరువలేని వని పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. పూర్ణ కుటుంబ సభ్యులను కలసిపరామర్శించిన ఆయన, ఈ కష్ట సమయంలో పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రంగంపేట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి
# అరిగే స్వర్ణలత ఘనవిజయం

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**



గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 17వ తేదీబుధవారం జరిగిన మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో మెదక్ జిల్లా కొల్చారం మండలం మండలం రంగంపేట గ్రామం సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు..! ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి ఘట్టం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరిగే స్వర్ణలత విజయ్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని. పైతర గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి

## సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు :మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్ )**

పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులకు, ఎన్నికల విధులలో పాల్గొను ఉపాధ్యాయులకు పోలింగ్ సిబ్బందికి, పోలీస్ శాఖకు అభినందనలు తెలిపారు.

**మెదక్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు**

జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలో నిర్వహించిన



రెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని అన్నారు.

జిల్లాలో మొత్తం మూడు దశల్లో జరిగిన పోలింగ్ ను కలుపుకొని 89.37%. ప్రజలు పోలింగ్లో పెద్ద ఎత్తున పాల్గొని జిల్లాను రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలపడం గర్వించదగ్గ అంశం అని అన్నారు విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 22వ తేదీన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకరా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# మైతపుర్ లో లోవోల్టేజి సమస్యను పరిష్కరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**- మైతపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడిన తలారి నాగమణి రాజేష్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు**

**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైహితాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్య లో ఓల్టేజ్ తో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఇట్టి సమస్య గురించి మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విద్యుత్ శాఖ అధికారులతో సమస్య గురించి మాట్లాడగా వెను వెంటనే మైహితాపూర్ గ్రామమునకు నాలుగు మినీ ట్రాన్స్ఫార్మర్లు డి టి ఆర్ మంజూరు చేయించినారు గ్రామంలో విద్యుత్ సమస్యను తీర్చడానికి ట్రాన్స్ఫార్మర్లు మంజూరు ఇప్పించినందుకు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు





మంజూరు కాబడిన ట్రాన్స్ఫార్మర్లు గురువారం రోజు బుడగ జంగాల కాలనీ, ఒకటవ వార్డు,మూడవ వాడు మరియు పదకొండవ వార్డులో బిగించగా నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ వార్డు సభ్యులు అలాగే బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి చే విద్యుత్ అధికారుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్ వార్డు సభ్యులు భూష గంగ మల్లయ్య, అనుమల్ల రమ, బొమ్మేన లక్ష్మి, కొల్ల ప్రమీల, లత, లింగంపల్లి లక్ష్మణ్ కాగా భవాని, వేణు, బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, సాయి, గంగారం, అనుమల్ల సత్యనారాయణ, మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోనాపూర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి
# మెతుకు నిర్మల మల్లేశం ఘనవిజయం

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**



గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 17వ తేదీబుధవారం జరిగిన మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామం సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు..! ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి ఘట్టం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు నిర్మల మల్లేశం ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని. పైతర గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.

# రాయికల్ మండలంలో పోలాసా వ్యవసాయ విద్యార్థులు కళాశాల ప్రొఫెసర్ల బృందం పర్యటన





**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

పొలస వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర పర్యటన జగిత్యాల జిల్లా రాయికల్ మండల లోని మురలీధార అనుసంధాన గోష్టిన కేంద్రం ను వ్యవసాయ కళాశాల పొలాస అసిస్టెంట్ ప్రొఫెసర్ లు తిరుపతి మరియు అర్చన మరియు టీచింగ్ అస్సోసియేట్ దీపిక శ్రావణి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం నేచరల్ ఫార్మింగ్ లో భాగంగా సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగినది జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జన్నాధాపూర్ గ్రామం లో డాక్టర్ పద్మ నిర్వహిస్తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ క్షేత్రం పెంపకం మరియు ఆవుల పేడ మరియు మూత్రం ద్వారా తయారు చేస్తున వివిధ ఉత్పత్తులు గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది

ప్రకృతి వ్యవసాయం లో ముఖ్యంగా ఉపయోగించే జీవామృతం మరియు భీజామృతం మరియు గణ జీవామృతం తయారీ విధానం గురించి క్లుప్తంగా వివరిస్తూ విద్యార్థులకు చూపించడం జరిగినది పద్మ 5 లేయర్ పద్ధతిలో 81 రకాల మొక్కలను సాగుచేయడం జరుగుతుంది అదేవిదంగా అల్లిపూర్ గ్రామంలో నీ రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఫార్మర్ ప్రొద్యూసింగ్ ఆర్గనైజషన్ సందర్శించి చైర్మన్ శంకర్ తో ఆ సంస్థ గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా డి ర్ డి ఎ ను కూడా సందర్శించి మహిళా సంఘాలు వాటి పనితీరు గురించి తెలుసుకోవడం జరిగిందిఈ కార్యక్రమం లో అల్లిపూర్ రైతు ఉత్పత్తి దారుల సంస్థ డైరెక్టర్లు తిరుమల శంకర్, బొజ్జ దేవేందర్ రావు, సీఈఓ కొల్లూరి రాకేష్, కట్ట రాజేష్, మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్షురాలు అనుమల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అంసన్పల్లి బి ఆర్ ఎస్ అభ్యర్థి
# అనిత రమేష్ ఘనవిజయం

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**



గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 17వ తేదీబుధవారం జరిగిన మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో మెదక్ జిల్లా కొల్చారం మండలం అంసాన్పల్లి గ్రామం సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు..! ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి ఘట్టం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిత రమేష్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని. అంసాన్పల్లి గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.

# జగిత్యాల జిల్లా కమలాపూర్ వార్డ్ మెంబర్గా జనసేన అభ్యర్థి ఓడేటి కరుణాకర్ గెలుపు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మీ మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర జనసేన ఇంచార్జ్ శంకర్ గౌడ్ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కమలాపురం జనసేన పార్టీ 2వ పార్టీ అభ్యర్థిగా వోడేటి కర్ణాకర్ విజయ సాధించాడు ఈ సందర్భంగా జనసేన పార్టీ జగిత్యాల ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ జనసేన పార్టీ తెలంగాణ జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల్ జిల్లా జనసైనికులు వీర మహిళల తరఫున ఓడిటి కర్ణాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు

# రేషన్ కార్డుదారులందరికీ ఈ కెవైసి తప్పనిసరి

## జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**



జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన లబ్దిదారులందరికీ ఈ కె వై సి ప్రక్రియ తప్పనిసరిగా అమలు చేయబడుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులు తమ ఈ కె వై సి పూర్తి చేయకపోతే e-POS యంత్రం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం సాధ్యం కాదని అన్నారు. అయినప్పటికీ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 205 కొంతమంది లబ్ధిదారులు ఈ కె వై సి పూర్తి చేయకపోవడంగమనించబడింది. జిల్లాలోని అన్ని రేషన్ కార్డుదారులు వెంటనే తమ సమీపంలోని రేషన్ షాప్కు వెళ్లి ఈ కె వై సి ప్రక్రియను పూర్తి చేయవలసిందిగాసూచించడమైనది. అని తెలిపారు అలాగే జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు మీ యొక్క రేషన్ షాప్ ను తెరిచి ఉంచి తమ పరిధిలోని రేషన్ కార్డుదారులందరి ఈ కె వై సి ను 100 శాతం పూర్తిచేయించి, వారికి పూర్తి అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడమైనది. ఈ కె వై సి పూర్తయిన రేషన్ కార్డులకు మాత్రమే రేషన్ సరుకులు పంపిణీ చేయబడతాయి. కావున ఈ కె వై సి పూర్తి చేయని రేషన్ కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయబడుతుంది అని స్పష్టం చేశారు.. ఈ కె వై సి పూర్తి చేయడంలో లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత రేషన్ షాప్లో సహాయం అందించబడుతుందని తెలిపారు.

# 109 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన బేగారీ ధనరాజ్.

## -నా వార్డ్ ప్రజలే నాకు శ్రీరామరక్ష.

**అందోల్ డిసెంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్ )**

అందోల్ మండలం లో ఉన్న డాకూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పైన బిఆర్ఎస్ పార్టీ చెందిన 8వ వార్డు అభ్యర్థి బేగరి ధనరాజ్ 109 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి చేసినప్పటికీ బేగరి ధనరాజ్ కి తమ వార్డు ప్రజలు అతని మీద నమ్మకంతో గెలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ప్రేమాభిమానాలు చూపించిన నా వార్డ్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని కష్ట సుఖాలలో ఎప్పుడూ మీకు సేవ చేస్తానని అన్నారు. నన్ను గెలిపించిన నా వార్డ్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని బేగారీ ధనరాజ్ తెలియజేశాడు.బేగారీ ధనరాజ్ గెలుపుకు మాజీ ఉప సర్పంచ్ నయీమ్ గారి కృషి మరువలేనని ధనరాజ్ వ్యక్తం చేశారు.



## రామారావు పల్లె సర్పంచ్ కోటే రాజేందర్ను శాలువాతో సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండో విడత స్థానిక సంస్థల సర్పంచుగా విజయం సాధించిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామారావు పల్లె గ్రామ సర్పంచ్ కోటే రాజేందర్ గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు

అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీల కతీతంగా స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచులు పార్టీలకతీతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాధ ఆదిరెడ్డి,కోటే చిన్న రాజం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసిన మండల మహిళా అధ్యక్షురాలు స్పందన

### -కాంగ్రెస్ నాయకత్వంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేరిక

**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**


జగిత్యాల జిల్లా అల్లీపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు వారి సతీమణి రాయికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్పందన బి ఆర్ ఎస్ పార్టీని వదిలి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజవర్గంలో చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధిని ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పని చేయడానికి నిర్ణయించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామానికి అభివృద్ధి కొరకై మేము సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తున్నామని వారి వెంట నడుస్తామని తెలిపారు వీరివెంట నాయకులు రాయికల్ మండల మాజీ కో అప్షన్ మెంబర్ మోఖీద్ పాల్గొన్నారు



## శబరిమలై అయ్యప్ప స్వామి పాదయాత్రను ముగించుకొని రామాజీపేటకు చేరుకున్న మామిడిపల్లి లక్ష్మణ్

**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపల్లి లక్ష్మణ్ అయ్యప్ప స్వామి మహా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారు అక్టోబర్ 30న రాయికల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి అయ్యప్ప మాల ధారణ చేసి మహా పాదయాత్ర ప్రారంభించిన ఆయన మెట్పల్లి సిరిసిల్ల మీదుగా కానిపాకం అరుణాచలం శ్రీరంగం శబరిమల వంటి పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ సుమారు 1300 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు ఆధ్యాత్మిక భావనతో భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఈ మహా పాదయాత్ర అనంతరం లక్ష్మణ్ ఈనెల 16వ తేదీ మంగళవారం రాయికల్ చేరుకున్నారు ఆయన రాకతో గ్రామములో భక్తులు స్థానికులు ఆనంద వ్యక్తం చేస్తు స్వాగతం పలికారు అయ్యప్ప స్వామి కృపతో రెండవసారి మహాపాదయాత్రను నిర్విఘ్నంగా పూర్తి చేయగలిగినట్లు లక్ష్మణ్ తెలిపారు



# బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్

## బాల్య వివాహాలు వద్దు -బంగారు భవిష్యత్తు ముద్దు






**పత్తికొండడిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**

**పత్తికొండ** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి గారి ఆధ్వర్యంలో బాల్ వివాహ ముక్త్ భారత్ నిర్వహించడం జరిగింది. ఉన్నత స్థాయిలో నిలవాలే అంటే బాల్య వివాహం వద్దు నేటి బాలలే రేపటి పౌరులు ఏదైనా సాధించాలి అంటే ఈ వయసులోనే సాధించాలి పెళ్లి తర్వాత ఏది సాధించాలన్న మీ చేతుల్లో ఏమి ఉండదు . ఏమి చేయాలన్న భర్త పర్మిషన్ అత్తమామల అనుమతి ఉండాలి కాబట్టి మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు అలాగే మీరు ప్రేమించవలసింది తల్లిదండ్రులను అలాగే పుస్తకాలను ప్రేమించండి అంతేకానీ ఎవరో ముక్కు మొఖం తెలియని ఒక అబ్బాయి ఏదో ఆశ చూపించి మిమ్మలను అట్రాక్ట్ చేసే వారి వలలో వేసుకుంటాడు ఆ విధంగా మీరు వారి వలలో పడ్డారు అని తెలుసుకునే లోపు మీ జీవితం సగం నాశనం అయి ఉంటుంది తిరిగి నాన్న నేను మోసపోయాను నన్ను క్షమించండి నాన్న అనే పొజిషన్ కి వస్తారు కాబట్టి మీరు ఎవరి వల్లలో పడకండి సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారి భవాని గారు మాట్లాడుతూ మీకు ఎవరైనా ఇబ్బంది కలిగించిన వెంటనే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 112 గల నెంబర్ కు కంప్లైంట్ ఇవ్వగలరు వెంటనే వారు వచ్చి మిమ్మలను కాపాడుతారు.అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గల నెంబర్ కు కంప్లైంట్ ఇవ్వగలరు అని అన్నారు.కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ బాల్ వివాహ్ ముత్తు భారత్ క్యాంపెన్లో భాగంగా బాల్య వివాహాలు చేయకూడదు అలా చేసినచో అమ్మాయి అబ్బాయి వారి తల్లిదండ్రులు బంధువులు పెళ్లి నిర్వహణ మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు దీనికి గాను రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమాణం ఉంటుంది చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గల నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ ఇచ్చినచో మీరు వారి భవిష్యత్తును కాపాడిన వారవుతారు కాబట్టి బాల బాలికలు వారికి ఉండే హక్కు చదువుకోవడం ఆటలు ఆడుకోవడం అమ్మాయికి 18 సంవత్సరములు మరియు అబ్బాయికి 21 సంవత్సరం వచ్చేంతవరకు వివాహం చేయకూడదు బాల్య వివాహాలు లేని భారతదేశముగా తీర్చిదిద్దాలని మనమందరము కలిసికట్టుగా కృషి చేద్దాము అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ ఉపాధ్యాయురాలు భ్రమరాంబ,సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారులు నాగరాజు,రమేష్, పావని అలాగే కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక, ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## కిష్టంపేట గ్రామ సర్పంచ్ను వార్డ్ మెంబర్లను సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ అంజయ్య గౌడ్ తన వార్డు మెంబర్లతో కలిసి ఈరోజు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి పూల బుచ్చమిచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సర్పంచులు వార్డ్ మెంబర్లను సాల్వల శుభాకాంక్షలుతెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా మీకు సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగిని పెల్లి తిరుపతి గౌడ్ జాన గోపి రామచంద్రావు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్

# ఎన్నికలపై త్వరలో నిర్ణయం

### అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం

### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహరు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళు తున్నామని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం, వందేళ్లుగా జరగని బీసీ కులగణన చేపట్టడం, పేదలకు మంచి విద్యను అందించాలన్న ప్రయత్నాలు... ఇలా అనేక అంశాల్లో ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒకవైపు ఆదాయాన్ని పెంచుకుంటూ దుబారాను తగ్గిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరక్కుండా ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తాపత్రయమని ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులకు సంబంధించి పూర్తి వివరాలతో శాసనసభలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

# తాట్లవాయి గ్రామ సర్పంచ్ గా ఆకుల మల్లేషం



**%రాయికల్ పట్టణం డిసెంబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పును స్పష్టంగా వెల్లడించారు ఎన్నికల్లో ఆకుల మల్లేశం సర్పంచ్గా ఘన విజయం సాధించగా మారుపాక నారాయణ ఉపసర్పంచిగా ఎన్నికయ్యారు అలాగే గ్రామ అభివృద్ధికి కృషి చేయనున్న వార్డు సభ్యులుగా 8 మంది విజయంసాదించారు వివరాల్లోకెళ్తే ఒకటో వార్డులో రాజోలు లహరి రెండో వార్డులో చుక్క పెద్దులు మూడో వార్డులో మారుపాక నారాయణ నాలుగో వార్డులో గాండ్ల లతిక ఐదో వార్డులో కొండవేని హేమశ్రీ ఆరో వార్డు లో నుతికట్ల వెంకటి ఏడో వార్డు చిట్యాల గంగాధర్ ఎనిమిదో వార్డులో పాలపు సురేష్ నుతనాంగా ఎన్నికైన ప్రజాప్రతినిదులు గ్రామాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పన సంక్షేమ పథకాన్ని అమలుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు

# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు



(భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు
బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేలా దిశానిర్దేశం

**రెండ్రోజులు కలెక్టర్ల సదస్సులో సిఎం సూచనలు -సమావేశ వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి, **డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారని సమాచారశాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ప్రజల్లోకి ప్రభుత్వ నిర్ణయాలను తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసకున్నట్టు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ల మధ్య అభివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా సమావేశాల్లో చర్చలు జరిగాయన్నారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారించేలా సమావేశం జరిగిందన్నారు. 18 నెలలల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి, సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిపినట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో అమలుచేసే ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం




ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. పీజీఆర్ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్న మంత్రి... ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీఎం గట్టిగా ఆదేశించారని తెలిపారు. రీసర్వే, 22ఏ, పాస్ బుక్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో తమకు దక్కని భూములను 22ఏలో చేర్చి ప్రజలను ఇబ్బందులు పెట్టారని, లింక్ డాక్యుమెంట్లు అంటూ ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లతో సమస్య పరిష్కరించాలని ఆదేశించినట్లు వివరించారు. వివాదాలు, గొడవలు సృష్టించే వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నేరాల 5.5 శాతం తగ్గాయని సీఎం తెలిపారని, 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని డీజీపీ నివేదించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని, క్రైం రేట్ ను తగ్గించాలని ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి తెలిపారు. సోషల్ మీడియాలో కించపరిచేవారు, అరాచకాలు చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.
------------

# వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు

విజయవాడ, **డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** : వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై గురువారం కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. 2024 జులైలో తనపై వంశీ అండ్ కో దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో సత్యవర్ధన్ తెలిపారు. దీంతో వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌లు

## గంట్యాడ దర్బార్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, **డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహించటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 అర్జీలు వచ్చాయన్నారు. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం చూపాలన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీలో జనాభా సంక్షోభం.?

## రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచన!


**ఏపీలో వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభా.. పడిపోయిన సంతానోత్పత్తి రేటు**

**రెండో బిడ్డను కనేవారికి ఫ్రాన్స్, హంగేరీ తరహాలో ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు యోచన**

**సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ కాలేజీల ఏర్పాటు**

**జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీ మార్పు**

**మహిళల ఉపాధి భాగస్వామ్యం పెంచి జీఎస్‌డీపీ వృద్ధికి ప్రణాళికలు**




అమరావతి,**డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (%ఖీ=%) ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.గురువారం అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభాపై ఆధారపడే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. తగ్గుతున్న సంతానోత్పత్తి రేటుపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణకు పెద్దపీట వేసిన తాము, ఇప్పుడు జనాభాను పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. "అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యనే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నాం. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి ఉండాలి," అని సౌరభ్ గౌర్ స్పష్టం చేశారు.ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం వినూత్న ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో 'ఫెర్టిలిటీ కాలేజీలు' ఏర్పాటు చేయనున్నట్లు గౌర్ తెలిపారు. వీటి ద్వారా సంతానలేని దంపతులకు ప్రభుత్వ సహాయంతో ఐవీఎఫ్ చికిత్స అందించి, జనాభా సుస్థిరతకు దోహదపడతామన్నారు. దీంతో పాటు మహిళల ఉపాధిని ప్రోత్సహించేందుకు కార్యాలయాల్లో తప్పనిసరిగా క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రాలు) ఏర్పాటు చేయడం ద్వారా వారి భాగస్వామ్యాన్ని 31 శాతం నుంచి 59 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా.

# నకిలీ మద్యం కేసు

## జోగి బ్రదర్స్‌కు దక్కని ఊరట

అమరావతి, **డిసెంబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ (ఎ7), ప్రదీప్ దాస్ ( ఎ8), కళ్యాణ్ ( ఎ12), రవి (ఎ4), శ్రీనివాస్ తిరుమలశెట్టి (ఎ13), శ్రీనివాస్ రెడ్డి (ఎ11), సతీష్ (ఎ17) లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు



జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావు (ఎ1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఎ2)తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్



మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ప÷-లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# హద్దుమీరిన అభిమానం

## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై మండిపడ్డ నటి నివేదా థామస్

ప్రముఖ నటి నివేదా థామస్ తన ఫొటోలను కొందరు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా ప్రచారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చట్టవిరుద్ధమని, తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని పేర్కొంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు.ఇటీవల నివేదా థామస్ క్రీమ్ కలర్ చీరలో ఉన్న ఒక అందమైన ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఫొటో వైరల్ అవ్వగా, కొందరు ఆకతాయిలు దానిని ఏఐ సాయంతో అసభ్యకరంగా మార్చి ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడం ప్రారంభించారు. ఈ విషయం ఆమె దృష్టికి రావడంతో తీవ్రంగా స్పందించారు.ఈ సందర్భంగా నివేదా తన ప్రకటనలో, "నా అనుమతి లేకుండా నా ఫొటోను ఏఐ సాయంతో మార్చి సర్క్యులేట్ చేస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఇది చాలా బాధాకరం. ఆమోదయోగ్యం కాదు, చట్టవిరుద్ధం కూడా. ఇది నా వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని పేర్కొన్నారు. "ఈ విషయాన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. అజ్ఞాత ఖాతాల ద్వారా ఇలాంటివి చేస్తున్న వారు వెంటనే ఆ కంటెంట్‌ను తొలగించాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు. ఇటువంటి వాటిని ఎవరూ షేర్ చేయవద్దు, ప్రోత్సహించవద్దు" అని ఆమె విజ్ఞప్తి చేశారు. 'జెంటిల్మన్', 'నిన్ను కోరి', 'జై లవకుశ', 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రాలతో నివేదా థామస్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు.

# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న-చె÷-లలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ప÷-లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.

# నాకు మరో ట్యాగ్ వద్దు... అమ్మానాన్న ఇచ్చిన ట్యాగ్ చాలు: అడివి శేష్



హీరోలు తమ పేరు ముందు బిరుదులు, ట్యాగ్‌లు పెట్టుకోవడం సాధారణం. కానీ, యువ కథానాయకుడు అడివి శేష్ మాత్రం అందుకు భిన్నం. తన పేరుకు ముందు ఎలాంటి ట్యాగ్ పెట్టుకోకపోవడానికి గల కారణాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. "మా అమ్మానాన్న నాకు చిన్నప్పుడే 'అడివి శేష్' అనే ట్యాగ్ ఇచ్చారు. అందుకే మరో ట్యాగ్ వద్దు అనుకున్నా. ఏదో ఒక ట్యాగ్ పెట్టుకుని, పీఆర్ వాళ్లతో లోగోలు చేయించుకోవడం నాకు నచ్చదు. తరతరాలు గుర్తుండిపోయే సినిమాలు తీసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించడమే నాకు ఇష్టం" అని ఆయన స్పష్టం చేశారు.అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ చిత్రం 'డెకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, 'డెకాయిట్' చిత్రానికి మృణాల్ ఠాకూర్ ప్రత్యేక ఆకర్షణ అని తెలిపారు. సినిమాల మధ్య గ్యాప్ ఎందుకు వస్తుందన్న ప్రశ్నకు.. "ఒక చిన్న టీజర్ కోసమే గంటల తరబడి కష్టపడ్డాం. నాణ్యమైన సినిమాను ప్రేక్షకులకు అందించాలనేదే నా ఉద్దేశం. అందుకే ఆలస్యమైనా ఫర్వాలేదు" అని వివరించారు.'డెకాయిట్' చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ఉగాదికి విడుదల కానుందని తెలిపారు. అలాగే, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గూఢచారి 2' కూడా వచ్చే ఏడాదే మరో పండగకు వస్తుందని ప్రకటించారు. పెద్ద సినిమాల మధ్య విడుదల చేయడంపై నిర్మాత సుప్రియ మాట్లాడుతూ.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారని, సినిమా విజయంపై నమ్మకం ఉందని అన్నారు. గతంలో అగ్ర హీరోల సినిమాల మధ్యే 'మేజర్' విడుదలై ఘన విజయం సాధించిందని అడివి శేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు




ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమ్రింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.